


నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.

# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 267 • పేజీలు : 8 • బుధవారం 19 జూన్ 2024 • వెల : రూ. 5.00 Published from : Vijayawada| Visakhapatnam |Srikakulam | Rajahmundry|Kurnool|Guntur|Ongole| Nellore Tirupati





## సచివాలయంలో పవన్ సందడి

- పవన్,చంద్రబాబు ఏకాంతంగా పలు అంశాలపై చర్చ
- తన కార్యాలయ సిబ్బందితో పరిచయం
- క్యాంప్ కార్యాలయం పరిశీలించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్
- ప్రభుత్వ ఏర్పాటు తర్వాత తొలిభేటి
- గంటన్నరపాటు సెక్రటేరియట్‌లో గడిపిన పవన్
- నేడు డిప్యూటీ సీఎంగా, మంత్రిగా బాధ్యతలు స్వీకరించనున్న పవన్

**పవన్ కళ్యాణ్‌ను సాదరంగా ఆహ్వానించిన సిఎం చంద్రబాబు నాయుడు**

**అమరావతి, జూన్ 18 (ఆంధ్రపత్రిక):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కల్యాణ్ మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. ఈ భేటీకి సచివాలయం వేదిక అయ్యింది. బుధవారం నాడు డిప్యూటీ సీఎంగా, మంత్రిగా బాధ్యతలు స్వీకరించనున్న నేపథ్యంలో ఇవాళ సెక్రటేరియట్‌కు వెళ్లి చాంబర్‌ను చూడటం, సంబంధిత శాఖ ఉన్నతాధికారులను పవన్ పరిచయం చేసుకున్నారు. సుమారు గంటన్నరపాటు సెక్రటేరియట్‌లో గడిపిన సేనాని.. రెండో బ్లాక్‌లో ఉన్న తన చాంబర్‌ను నిశితంగా పరిశీలించారు. అనంతరం మొదటి బ్లాక్‌కు వెళ్లిన పవన్.. సీఎం చంద్రబాబుతో భేటీ అయ్యారు. డిప్యూటీ సీఎంకు సాదర స్వాగతం పలికిన సీఎం, ఆలింగనం మిగతా 7లో

## పీఎం కిసాన్ నిధులు విడుదల

- నిధులు విడుదల చేసిన ప్రధానమంత్రి మోదీ
- మొత్తం 9.26కోట్ల మంది రైతులకు దాదాపు రూ. 20 వేల కోట్ల రూపాయలు జమ




**న్యూఢిల్లీ,జూన్ 18 :** కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ యోజన 17వ విడత నిధులు విడుదల చేసింది. జూన్ 18న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నిధులు విడుదల చేశారు. మొత్తం 9.26కోట్ల మంది రైతులకు దాదాపు రూ. 20 వేల కోట్ల రూపాయలు జమ చేశారు. రైతులకు ఆర్థిక సహాయం చేసేందుకు బీజేపీ ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొచ్చింది. ఈ పథకం కింద సంవత్సరానికి రూ.6 వేల ను రైతుల బ్యాంక్ ఖాతాలో జమ చేస్తారు. నాలుగు మిగతా 7లో

## నీట్ ఆందోళనలపై ప్రధాని మౌనం

**- మండిపడ్డ కాంగ్రెస్ ఎంపి రాహుల్**



**న్యూఢిల్లీ,జూన్ 18 :** దేశవ్యాప్తంగా నీట్ పరీక్షపై విద్యార్థులు, విపక్షాలు ధర్నాలు చేస్తున్నా ప్రధాని ఎందుకు స్పందించట్లేదని కాంగ్రెస్ ఎంపి రాహుల్ ప్రశ్నించారు. నీట్ పరీక్ష విషయంలో మౌనం వహిస్తున్న ప్రధానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ తమ గళాన్ని వినిపిస్తుందన్నారు.ఈ మేరకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీపై మిగతా 7లో

## ఎపి ప్రభుత్వం కీలక నిర్ణయం

**- ఎపిలో సంక్షేమ పథకాలకు మళ్లీ ఒకప్పటి పేర్లు..**




**అమరావతి, జూన్ 18 (ఆంధ్రపత్రిక):** ఆంధ్రప్రదేశ్లో పలు సంక్షేమ పథకాల పేర్లను మార్చుతూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు వెలువరించింది. 2019లో వైకాపా అధికారంలోకి రాగా నే తెదేపా హయాంలో అమలైన పథకాల పేర్లు మార్చింది. జగనన్న, వైఎస్సార్ పేర్లతో మిగతా 7లో

## వయనాడ్ నుంచి ప్రియాంక పోటీ



**దిల్లీ,జూన్ 18 :** గాంధీ కుటుంబానికి కంచుకోటగా ఉన్న రాయబరేలీ లోక్‌సభ స్థానాన్నే రాహుల్ గాంధీ ఎంచుకోవడంతో.. కేరళలోని వయనాడ్ నియోజ కవర్గంలో త్వరలో జరిగే ఉప ఎన్నిక ద్వారా ఎ ప్రత్యక్ష రాజకీయాల్లోకి ప్రియాంక గాంధీ అరంగేట్రం చేసేందుకు హస్తం పార్టీ రంగం సిద్ధం చేస్తోంది. ఈ క్రమంలో ప్రియాంక పోటీపై స్పందించిన కాంగ్రెస్ నేతలు, స్థానిక కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నా రు. కాంగ్రెస్ సీనియర్ నేత మిగతా 7లో

## జీవీఎంసీ మేయర్ కుర్చీపై కూటమి కన్ను!

- అంతర్ మదనంలో వైసీపీ కార్పొరేటర్లు..
- టిడిపి ఫ్లోర్ లీడర్‌తో కూటమి కార్పొరేటర్లు సమావేశం..



**విశాఖపట్నం, జూన్ 18 (ఆంధ్రపత్రిక):** గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ లో ప్రస్తుత మేయర్ పదవిని కూటమి ప్రభుత్వం కైవసం చేసుకునేందుకు పావులు కదుపుతున్నట్టు స్థానికంగా వినిపిస్తోంది. ఈ నెల 4న సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపులో రాష్ట్ర వ్యాప్తంగా వైసిపి భారీగా ఓటమి చెందిన మిగతా 7లో

## అక్రమ కేసులు రద్దు చేయాలి

**మంత్రి నారా లోకేశ్ సీపీఎస్ ఉద్యోగులు**



**అమరావతి, జూన్ 18 (ఆంధ్రపత్రిక):** మంగళగిరి ప్రజల సమస్యలు తెలుసుకుని వారికి అండగా నిలిచేందుకు నిర్వహిస్తోన్న ప్రజాదర్బార్ కార్యక్రమానికి మంచి స్పందన లభిస్తోందని మంత్రి నారా లోకేశ్ మిగతా 7లో

## నీట్ వివాదం..

- విద్యార్థుల ఆందోళనలపై స్పందించాలి
- తప్పు జరిగితే చర్యలకు వెనకాడరాదు
- జాతీయ పరీక్ష మండలిపై సుప్రీం ఆగ్రహం



**న్యూఢిల్లీ, జూన్ 18 :** వైద్యవిద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ పరీక్షలో పేపర్ లీకేజీ, అవకతవకలు జరిగాయంటూ వస్తోన్న వార్తలతో దేశవ్యాప్తంగా ఆందోళన వ్యక్తమవుతున్నాయి. ఈక్రమంలో వీటిని నిర్వహి స్తోన్న జాతీయ పరీక్ష మండలిపై మిగతా 7లో




## పకడ్బందీగా రేషన్ పంపిణీ



- బియ్యంతో పాటు పప్పులు,ఉప్పులు
- పరిశీలన చేస్తున్న కూటమి ప్రభుత్వం
- ఈ నెల రేషన్‌లో సరుకుల జాబితా సిద్ధం

**అమరావతి, జూన్ 18 (ఆంధ్రపత్రిక):** తెలుగుదేశం నేతృత్వంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పేదలకు ఇచ్చే మిగతా 7లో




## 21 నుంచి ఎపి అసెంబ్లీ సమావేశాలు

- ఎపి అసెంబ్లీ సమావేశాల తేదీలో మళ్లీ మార్పు..
- పెండింగ్ బిల్లులు,మెగా డీఎస్సీపై చర్చించే అవకాశం
- స్పీకర్‌గా చింతకాయల అయ్యన్న పాత్రుడు..?

**అమరావతి, జూన్ 18 (ఆంధ్రపత్రిక):** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి సారథ్యంలో ఏపీలో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. మంత్రుల ప్రమాణ స్వీకారం, శాఖల కేటాయింపు చకచకా పూర్తయ్యాయి. చంద్రబాబు ఇప్పటికే బాధ్యతలను స్వీకరించారు. పాలనను పరుగులెత్తించడంపై దృష్టి మిగతా 7లో

## నేడు వైసిపి సమావేశం



- తాడేపల్లి వేదికగా పార్టీ ఓటమిపై పోస్ట్‌మార్టమ్
- అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపైనా చర్చ..
- ఎంత మంది జగన్‌తో ఉన్నారనే దానిపై సమావేశాల తరువాత పూర్తి స్పష్టత

7 లో

ఒరులేయని యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

# బలమైన భారతం!

ఐక్యరాజ్యసమితి ప్రాతిపదికన భారతదేశం ఇంకా అభివృద్ధి చెందుతున్న దేశాల జాబితాలోనే వుంది. పేదరికం తగ్గాల్సిన అవసరం,ప్రజల తలసరి ఆదాయం పెరగాల్సిన ఆవశ్యకత దేశానికి ఉన్నాయి.కాకపోతే,తాజాగా కొన్ని సంస్థలు అందిస్తున్న నివేదికలు, అధ్యయనాల ప్రకారం చూస్తే భారత్ లో మిలియనీర్లు, మధ్యతరగతి వారి సంఖ్య సమీప భవిష్యత్తులో గణనీయంగా పెరుగుతుందని అర్ధమవుతోంది. 2031 కల్లా ఈ ప్రగతి నమోదవుతుందని తెలుస్తోంది. ఇది మంచి పరిణామం. దేశంలో గత కొన్నాళ్ళుగా ధనవంతుల జనాభా పెరుగుతోంది. రానున్న దశాబ్దంలో ఈ సంఖ్య సుమారు ఐదు రెట్లు పెరగనుందని నివేదికలు చెబుతున్నాయి. మధ్యతరగతి కూడా ప్రగతి బాట పట్టనుంది. పట్టణాలతో పోల్చుకుంటే,పల్లె ప్రాంతాల ఆర్ధిక స్థితి మరింత మెరుగవుతుందని చెబుతున్నారు. దేశంలోని ప్రజల ఆర్ధిక స్థితిగతులపై ఇటీవల ఒక సంస్థ అధ్యయనం చేసింది. ఆ సంస్థ పేరు ( ప్రైస్) పీపుల్స్ రీసెర్చ్ ఆన్ ఇండియాస్ కన్జ్యూమర్ ఎకానమీ అండ్ ఇండియా సిటిజెన్ ఎన్విరాన్ మెంట్.ఏడాదికి 2కోట్ల రూపాయల కంటే ఎక్కువగా సంపాయించేవారు ఇదేళ్లలో (2021 నాటికి) రెట్టింపైనట్లు తెలుస్తోంది.ఈ సంఖ్య 18లక్షలని సమాచారం. ఇదే సంఖ్య 2031నాటికి ఐదు రెట్లు పెరిగి 91 లక్షలకు చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు.మిలియనీర్ల సంఖ్య గ్రామీణ ప్రాంతాల్లో శరవేగంగా పెరుగుతోందని చెబుతున్నారు. గడిచిన ఐదేళ్లలో ఈ సంఖ్యలో పెరుగుదల పట్టణాల్లో 10.46శాతం ఉండగా,గ్రామీణ ప్రాంతాల్లో 14.2శాతం నమోదైనట్లు నివేదిక చెబుతోంది.ఏటా 5 లక్షలు నుంచి 30లక్షల రూపాయిల వరకూ సంపాదించే మధ్యతరగతి జనాభా కూడా గణనీయంగా పెరుగుతోంది. ప్రస్తుతం ఈ సంఖ్య 43.2కోట్లు వుంది.వచ్చే 2031నాటికి 71.5కోట్లకు చేరుతుందని అంచనా. దీని ప్రకారం చూస్తే దేశంలో దాదాపు 25కోట్లమంది పేదరికం నుంచి బయటపడనున్నారని విశ్వసించాలి.ఏడాదికి 1.25లక్షల రూపాయిల కంటే తక్కువ ఆదాయం వున్న నిరుపేదల సంఖ్య వచ్చే 10ఏళ్లలో సగానికి పైగా తగ్గే అవకాశాలు ఉన్నాయని ఈ నివేదిక వెల్లడించింది. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ ఆధారిత వ్యాపారాలు, వ్యవసాయేతర కార్యకలాపాలు కూడా పెరుగుతున్నాయి. పల్లెల్లో వ్యాపారాలు తద్వారా ఉపాధి, ఉద్యోగాలు, ఆదా యం పెరగడం శుభపరిణామం. భారతదేశంలో మిలియనీర్ల సంఖ్య బాగా పెరుగు తోందని అంతర్జాతీయ అధ్యయన సంస్థలు కూడా చెబుతున్నాయి. ఇదంతా నాణానికి ఒకవైపు. మరోవైపు కూడా చూడాల్సిన బాధ్యత ఉంది. పెరుగుతున్న జనాభా, మౌలిక సదుపాయాల కొరత,పెరుగుతున్న అసమానతలు, నిరుద్యోగం మొదలైన జాడ్యాలు ఇంకా దేశాన్ని పీడిస్తూనే వున్నాయి. ఆర్ధిక-సామాజిక అంతరా లు పూర్తిగా తొలగిపోవాలి. 'ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్' అందించే నివేదికల ప్రకారం చూసినా భారత్‌లో పేదరికం తగ్గుముఖం పడుతున్నట్లు పరిశీలకులు చెబుతున్నారు. ఈ పరిణామం ఆనందభరితం. పీవీ నరసింహారావు పుణ్యమా! అని, ఆయన తెచ్చిన ఆర్ధిక సంస్కరణల వల్ల దేశం గతి మారింది. కానీ, ప్రగతిరథ చక్రాలు ఇంకా పరుగులెత్తాల్సివుంది. అభివృద్ధి చెందుతున్న దశ నుంచి అభివృద్ధి చెందిన దేశాల జాబితాలోకి భారత్ సత్వరమే చేరాలి.

## తొలి తెలుగు సినిమా పాటల రచయిత

# చందాల కేశవదాసు



తెలుగులో విడుదలైన మొట్టమొదటి సినిమాకు పాటలు రాసిన చరిత్రకారులు. ఆ రోజుల్లో ఏ పల్లెలో, పట్టణంలో నాటక ప్రదర్శన జరిగినా వారు రాసిన గీతమే ప్రార్ధనగా వినిపించేది. ఎన్నో సత్కారాలు అందుకొని వచ్చిన బంగారు పతకాలను అమ్మి పేదలకు, కవులకు దానం చేసేవారు. ఇల్లు నిర్మించుకోవటానికి సమకూర్చుకున్న కలపను కూడా ఆలయ గోపుర నిర్మాణానికి దానం చేసిన దాత, దయామయుడు చందాల కేశవదాసు. చందాల కేశవదాసు 1876 జూన్ 20న జన్మించారు. ఖమ్మం జిల్లాలోని జక్కేపల్లి వీరి జన్మస్థలం. తల్లి పాపమ్మ, తండ్రి లక్ష్మీనారాయణ. వీరిది సంప్రదాయ, ఆధ్యాత్మిక కుటుంబం. కేశవదాసుకు అక్షరాభ్యాసం జన్మస్థలంలోనే జరిగింది. వారసత్వంగా వస్తున్న సాహిత్య ప్రాభవాన్ని, ఆధ్యాత్మిక భావాలను వంటబట్టించుకున్నారు. కేశవదాసుకు బాల్యం నుంచి విషయ పరిజ్ఞానం అపారం. భారత, భాగవత, రామాయణ గ్రంథాలను బాల్యం నుంచే చదవటం అలవాటు చేసుకున్నారు. సంస్కృతాంధ్ర భాషల్లో పాండిత్యం సముపార్జించుకున్నారు. మహాభారతం మొత్తం ఆశువుగా హరికథ చెప్పగల సామర్థ్యం సముపార్జించుకున్నారట. నూనూగు మీసాల నూత్న యవ్వనం అంకురించే నాటికి పరిసర ప్రదేశాల్లో అష్టావధానాలు, శతావధానాలు జరగటం, వాటి ప్రాధాన్యత గురించి విన్న కేశవదాసులో సాహిత్య బీజాలు అంకురించాయని వారి సమకాలీకులు చెప్పేవారు. మహాభారతం హరికథగా చెప్పటంతో సరిపెట్టుకోకుండా వారు రాసిన "పాదుకాపట్టాభిషేకం", "భక్త అంబరీష" లాంటి హరికథలను కూడా ప్రజలకు వినిపించి ప్రేక్షకుల అభిమానాన్ని చూరగొనటం లాంటివి 20 ఏళ్ల వయసులోనే జరగటం వారి రచనా విధానానికి, వాక్పటిమకు తార్కాణమంటారు. వారి పాత్ర హరికథలు రచించటం, వినిపించటం వరకే పరిమితం కాలేదు. దండకాలు, శతకాలు, స్తవాలు, మంగళహారతులు, మేలుకొలుపు పాటలు, జోల పాటలు, తలపుల పాటలు లాంటివి రచించి చరిత్రలో నిలిచారు. తెలుగు నాటకరంగం చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయిన గీతం "పర బ్రహ్మ పరమేశ్వర . . .". ఎక్కడ ఏ నాటక ప్రదర్శన జరిగినా ఈ గీతంతోనే మొదలు పెట్టాల్సిందే. ప్రదర్శించబోయే నాటకం పౌరాణికం, జానపదం కావచ్చు, చారిత్రాత్మకం కావచ్చు లేదా సాంఘికం కావచ్చు "పరబ్రహ్మ" ప్రార్థనా గీతం ఆలపించకుండా ప్రదర్శన మొదలయ్యేది కాదు. తెలుగు నాటకరంగంలో ఘనకీర్తిని ప్రోది చేసుకున్న ఘనుడు చందాల కేశవదాసు. పరబ్రహ్మ గీతం పండిత పామరులను రంజింపచేస్తున్న రోజుల్లో భారతదేశంలో టాకీ చిత్రాల యుగం ప్రారంభమైంది. తెలుగు టాకీ చిత్రాల చరిత్రలో కూడా కేశవదాసు అగ్రభాగాన నిలుస్తారు. ఇతర భాషల్లో టాకీ చిత్రాల నిర్మాణం తీరును పరిశీలించిన ప్రఖ్యాత చిత్ర దర్శకులు హెచ్.యం. రెడ్డికి తెలుగులో కూడా టాకీ చిత్రాలను నిర్మించాలనే ఆలోచన రావటం "భక్త ప్రహ్లాద" కథను ఎంపిక చేసుకోవటం జరిగిపోయింది. అప్పటికి తెలుగు నాటకరంగంలో ప్రముఖంగా వినిపించే పేరు భక్త ప్రహ్లాద రచయిత ధర్మవరం రామకృష్ణమాచార్య. వారందించిన సంభాషణలకు ధీటుగా పాటలు ఉండాలన్నది హెచ్.యం. రెడ్డి అభిప్రాయం. భక్త ప్రహ్లాద సినిమా కోసం ధర్మవరం రామకృష్ణమాచార్యులు 40కి పైగా పాటలు, పద్యాలు రాశారు. హెచ్.యం. రెడ్డికి అవి నచ్చలేదు. పైగా అప్పటికి ధర్మవరం వారు సజీవులు కారు. ఆ పాటలు, పద్యాలు మార్పించి రాయించటానికి అవకాశం లేదు. కొత్త వారి కోసం వెదుకుతున్న తరుణంలో పాటల, పద్యాల రచయితగా ప్రశంసలందుకుంటున్న చందాల కేశవదాసు గురించి హెచ్.యం. రెడ్డికి తెలియటం, పిలిపించటం, భక్త ప్రహ్లాద సినిమాకు పాటలు రాసే బాధ్యతను అప్పగించటం జరిగిపోయాయి. తెలుగు మాటలు, పాటలతో 1931లో విడుదలైన భక్త ప్రహ్లాద తొలి తెలుగు టాకీ చిత్రంగా చరిత్ర సృష్టించింది. "పరితాప భారంబు భరియింప తరమా..." అనే పాటను కేశవదాసు రాయగా, సురభి కమలాబాయి గానం చేశారు. అలా టాకీ చిత్రాల పాటల రచయితగా కేశవదాసు చరిత్రలో నిలిచిపోయారు. 1935లో విడుదలైన సతీ సక్కుబాయి చిత్రంలో వినిపించిన "గజ్జె లందియలు ఘల్లు ఘల్లుమన గంతులు వేయరా గోపాలా", "కృష్ణా పోబోకుమా, పరమాత్మా పరంధామా పోబోకుమా" అనే పాటలు, "శ్రీకృష్ణ తులాబారం" చిత్రానికి "భలే మంచి చౌక బేరము", "తుద కిట్లు ననునో మోసగింతువా" గీతాలు కూడా కేశవదాసు రచనలే! "సతీ అనసూయ" చిత్రానికి స్క్రిప్ట్ కూడా అందించారు.వారు రచించిన "కనకతార" నాటకం వేల ప్రదర్శనలిచ్చింది. 1937 లో సినిమాగా కూడా వచ్చింది. కనకతార నాటకంలో 'ఉదయసేనుడు'గా, పాదుకాపట్టాభిషేకంలో 'దశరథు'నిగా కేశవదాసు నటించేవారు. మరెన్నో చిత్రాలకు రచనలు చేయటం కూడా జరిగింది. కలకత్తా, మద్రాసు, బెంగుళూరు నగరాలను దర్శిస్తుండే వారు. బాల్యం నుంచి ఆధ్యాత్మిక భావాలను పుణికిపుచ్చుకున్న కేశవదాసు గొప్ప రామ భక్తుడు. నల్గొండ జిల్లా మహబూబ్ నగర్ తాలూకాలో 'తమ్మర' అనే చిన్న గ్రామంలో సీతారామచంద్రస్వామి దేవాలయం ఉంది. ఆ దేవాలయానికి గాలిగోపుర నిర్మాణం చేపట్టారు భక్తులు. నిధుల సేకరణకు వారు ప్రయత్నిస్తున్నారని తెలిసిన కేశవదాసు వారికి సాయం చెయ్యాలని అభిప్రాయపడ్డారు. అప్పటి ఆర్థిక పరిస్థితులు అందుకు అనుగుణంగా లేవు. తన ఇంటి నిర్మాణం కోసం సమకూర్చుకున్న కలపను ఇచ్చి ఆలయ గోపుర నిర్మాణానికి సహాయపడిన దాత కేశవదాసు. అనేక చోట్ల సత్కారాలు, సన్మానాలు జరిగాయి. అనేక సంస్థానాలు వారికి నగదుతో పాటు సువర్ణ పురస్కారాలు అందించేవి. ఒక పర్యాయం కలకత్తాలోని సినిమా కంపెనీ వారు కొంత నగదు ఇస్తే దానితో తమ్మెర గ్రామంలోని సీతారామచంద్రస్వామికి చత్ర, చామరాలు కొని తెచ్చి తన రామభక్తిని నిరూపించుకున్నారు. తన సాహిత్యానికి పరవశులైన ప్రజానీకం బంగారు ఆభరణాలను కూడా అమ్మి అన్నదానాలను, కవి పండితుల సత్కారాలకు ఖర్చు చేసిన దయాగుణం వారిది. శ్రీరామనవమికి భద్రాచలం వెళ్ళే భక్తులకు ఉచిత భోజన సదుపాయాలు ఏర్పాటు చేసిన అన్నదాత. ఆధ్యాత్మికవాదిగా, ధర్మదాతగా, తొలి తెలుగు సినిమా పాటల రచయితగా, హరికథకునిగా, అష్టావదానిగా ప్రశంసలందుకున్న చందాల కేశవదాసు 1956న మరణించారు.

– దాసరి ఆళ్వారస్వామి

# తిరుమల జ్యేష్ఠాభిషేక మహోత్సవాలు

ఏడాది పొడవునా 365 రోజుల్లో 470కి పైగా ఉత్సవాలు తిరుమలలో జరుగుతాయి. వీటిలో సింహ భాగం సేవలు మలయప్ప స్వామికే. మూలవిరాట్టు ప్రతినిధిగా, ఉత్సవ మూర్తిగా ఎన్నో అభిషేకాలు, స్నపన తిరుమంజనాలు ఆయనకే. అంగాలు (నేత్రాలు, ముక్కు, చెవులు వంటివి), మహాంగాలు (శిరస్సు, కంఠం, ఉదరం, బాహువులు వంటివి), ఉపాంగాలు (కేశాలు, నఖం వంటివి), ప్రత్యాంగాలు (శంఖు చక్రాలు, మకుటం, పీఠం వంటివి) తరుగులకు గురయ్యే అవకాశం ఉంది. ఈ విధంగా జరగకుండా చూసేందుకు ఉత్సవ.మూర్తిని రక్షించే ప్రక్రియను భృగువు క్రియాధికారంలో వివరించారు. ఆ రక్షించే ప్రక్రియే జ్యేష్ఠాభిషేకం. దీన్ని సుగంధ తైల సమర్పణోత్సవం, అభిదేయక అభిషేకం అని కూడా పిలుస్తారు. నిత్యకల్యాణం పచ్చతోరణంలా విరాజిల్లే ఆనంద నిలయంలో జ్యేష్ఠాభిషేకానిది ప్రత్యేక స్థానం. ఏటా జ్యేష్ఠ మాసంలో జ్యేష్ఠా నక్షత్రానికి ముగిసేలా మూడు రోజులపాటు జరిగేదే ఈ ఉత్సవం. చంద్రుడు జ్యేష్ఠా నక్షత్రంలో కలిసి ఉన్న మాసంలో విశేషమైన సుగంధ తైల సమర్పణం చేయాలని భృగువు వివరించారు. దీనివల్ల విష్ణుమూర్తి దివ్య తేజస్సుతో వెలుగొందుతారని చెప్పారు. దీని ప్రకారమే తిరుమలలో జ్యేష్ఠా భిషేకం జరుగుతోంది. జ్యేష్ఠాభిషేకం ప్రారంభం నాడు యధావిధిగా సుప్రభాతం, తోమాలసేవ, సహస్ర నామార్చన, నైవేద్యం, రెండో అర్చన, రెండో నివేదన జరిగిన అనంతరం మలయప్ప స్వామివారు ఆనంద నిలయం గర్భాలయం నుంచి నిత్య కల్యాణం జరిగే వేంకటరమణ కల్యాణ మంటపానికి చేరు కుంటారు. స్వామి వారి సన్నిధిలో యాగశాలలో శాంతిహోమం చేస్తారు. శత కలశ ప్రతిష్ఠ, ఆవాహన, నవకలశ ప్రతిష్ఠ, ఆవాహన పూజలు నిర్వహిస్తారు. తర్వాత నివేదనలు, హారతులు సమర్పించి కంకణ ప్రతిష్ఠ చేస్తారు. అనంతరం స్వామి వారికి అర్ఘ్యపాద ఆచమనీయం సమర్పించి కంకణ ధారణ చేస్తారు. తర్వాత హోమాన్ని పూర్తి చేసి హోమ తిలకాన్ని స్వామివారికి దిద్దుతారు. వేద పండితులు శ్రీసూక్తం, పురుష సూక్తం, భూ సూక్తం వంటివి పఠిస్తుండగా శుద్ధ జలాలలో అభిషేకం చేస్తారు. తర్వాత పాలు, పెరుగు, తేనె, కొబ్బరి నీళ్లు, పసుపు నీళ్లతో, శత కలశాల్లోని జలాలతో స్వామికి స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. చివర్లో స్వామి, అమ్మవార్లను చందనంతో అలంకరిస్తారు.తర్వాత నవ కలశాల్లోని జలాలతో అభిషేకిస్తారు. ఆ జలాలను అర్చక స్వామి శిరస్సుపై చల్లుకుని భక్తులందరిపై పురోభవ అని చిలకరిస్తారు. తర్వాత స్వామికి వస్త్రాలంకరణ, నివేదన జరుగు తాయి. ఇలా రెండో, మూడో రోజు కూడా జరుగుతుంది. జ్యేష్ఠాభిషేకం చివరిరోజు స్వామి వారికి స్వర్ణ కవచం ధరింపజేస్తారు. వివిధ సేవలు, ఉత్సవాలను జరిపించు కుంటూ భక్తులకు దర్శనమిచ్చే శ్రీదేవి, భూదేవి సమేత మలయప్ప స్వామివారు ఎప్పుడూ కవచాన్ని ధరించి ఉంటారు. కేవలం జ్యేష్ఠాభిషేక సమయంలోనే స్వర్ణ కవచాన్ని తొలగిస్తారు. ఈ ఒక్క సందర్భంలోనే మలయప్ప నిజరూపంలో దర్శనమిస్తారు. ఏడాది పొడవునా కేవలం శుద్ధజలంతో మాత్రమే మలయప్ప స్వామికి శిరస్సుపై నుంచి అభిషేకం జరుగుతుంది. ఈ జ్యేష్ఠాభిషేకంలో మాత్రమే స్వామిని అన్ని ద్రవ్యాలతో అభిషేకిస్తారు.దీనిని 'అభిధేయక అభిషేకం' అని కూడా అంటారు. ఈ ఏడు తిరుమల శ్రీవారి ఆలయంలో జూన్ 19 నుండి 21వ తేదీ వరకు మూడు రోజుల పాటు జ్యేష్ఠాభిషేకం జరుగనుంది. మొదటిరోజు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామికి హోమాలు, అభిషేకాలు, పంచా మృత స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు.




తర్వాత స్వామి, అమ్మవార్లకు వజ్రకవచం అలంకరించి పురవీధుల్లో ఊరేగిస్తారు. రెండో రోజు ముత్యాల కవచ సమర్పణ చేసి ఊరేగిస్తారు. మూడో రోజు కూడా తిరుమంజనాదులు పూర్తి చేసి బంగారు కవచాన్ని సమర్పించి ఊరేగింపు నిర్వహిస్తారు. ఈ బంగారు కవచాన్ని మళ్లీ జ్యేష్ఠాభిషేకంలోనే తీస్తారు. అంతవరకు సంవత్సరం పొడవునా శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారు బంగారు కవచంతోనే ఉంటారు.

– రామ కిష్టయ్య సంగన భట్ల

## ఆలయాలలో అర్చకులుగా

# ఎవరిని అయినా నియమించవచ్చా?

భారతీయ ఆలయవ్యవస్థకు అనాదిగా ఆగమమ్,వేదోక్తము ప్రకారము ఆల యాల్లో నిత్య పూజా విధానాలు జరగాలని నిబంధనలు. అందుకు తగ్గట్టు పూర్వాచార్యులు ప్రతీ దేవాలయంకి ఒక వ్యవస్థను ఆనాటి పాలకుల సహా యంతో ఏర్పాటు చేశారు. ఒక్కో దేవాలయం కి ఒక్కో పూజా విధానము ఏర్పాటు ఉంది. శక్తి ఆలయాల్లో శాక్తేయ ఆగమం, విష్ణువు ఆలయాల్లో కొన్ని ఆగమాలు, శైవ ఆలయాల్లో శైవ ఆగమమ్ ఇలా ప్రతీ ఒక్కదానికీ ఏర్పాట్లు ఉన్నాయి. గ్రామాల్లో ఉన్న గ్రామ దేవతల పూజా విధానం వేరు. అక్కడ బలి పశువులను, కోళ్ళను, మేకలను, పొట్టేలు ఇలా బలి ఇస్తారు. అదే ఇతర ఆలయాల్లో ఈ విధానం ఉండదు. అక్కడ ఆలయంలో జరగాల్సిన వేదోక్తమైన బలి వేరొక్క విధము. పూజా విధానం, అర్చనలు ఇలా అన్నీ వేరు. అప్పటిలో వైష్ణవ, శైవ, శాక్తేయ ఆగమాలకు అనుగుణంగా ఆయా ఆలయాలకు స్థానా చార్యులు ఉండేవారు. ఆలయ అర్చకులు స్థానాచార్యులు చెప్పినట్టు అర్చనా విధులు నిర్వహించేవారు. శాక్తేయ ఆలయాలకు సైతం స్థానాచార్యులు ఉండే వారు. ఆలయాలను ధర్మబద్ధంగా నడిపిస్తూ, ఆలయ అర్చనా విధులను సక్రమంగా నడిపిస్తూ.. ఉత్సవాలను ఎపుడు ఏ విధంగా చేయాలని నిర్ణయిస్తూ ఆ తంతు నడిపించే బాధ్యత స్థానాచార్యులు వారిదే. వీరు వేదాలు, స్థల పురాణం, ఆ ఆలయ మాహ్మాత్యాలు, చరిత్ర, ఆగమ సంప్రదాయాలు, వేద కర్మలు అన్నీ తెలిసినవారు అయుండాలి. వీరి వంశాలు పరంపరగా ఆయా ఆలయాలను అన్నీ సక్రమంగా వేదోక్తంగా, ఆగమ సహితంగా అన్నీ జరుపు తారు. ఆయా ఆలయ సంప్రదాయం అన్నీ తెలిసిన వీరి వద్దే ఏర్పాటు చేయబడ్డ అర్చకులు అర్చనా విధానాలు నేర్చుకుంటారు. ఆలయ అర్చకుల కంటే ఉన్నత పదవి అప్పటిలో ఈ స్థానాచార్యులదే. ఉత్తర భారత దేశములో దక్షిణాత్యానా జరుగుతున్నట్టు ఆయా ఆలయాల్లో పూజా విధానాలు జరుగు తూ ఉన్నాయా! మీరు ఆలయాలను సందర్శిస్తే ఆయా ఆలయ అర్చకులకు అక్కడ వారికి పూజా విధానం అన్నదే తెలియదు. మీరు ఏదైనా విష్ణు ఆలయంకి వెళ్ళండి అక్కడ కూడా గౌరీ నారాయణీ నమోస్తుతే అని హారతి మమ అని ఇచ్చేస్తారు. ఆయా ప్రధాన దేవాలయం లో ప్రధాన దేవతా మూర్తికి జరగాల్సిన పూజా విధులు ఉండవు. దీనికి కారణం లేక పోలేదు. ఆయా ఆలయాల మీద మహమ్మదీయ ముష్కరులు చేసిన దాడుల్లో పరంపరగా వస్తున్న అర్చకులు కుటుంబాలు మరణించాయి లేదా దాడులకు భయపడి అన్నీ వదులుకుని అక్కడి అర్చకులు పారిపోయారు. అలా పిమ్మట కాలములో పరంపరగా వస్తున్న అర్చకులు పోయి ఏదో దీప, ధూప నైవేద్యాలు పెడితే చాలు అన్నరీతిలో కొన్ని కుటుంబాలు చేరాయి..ఆ తర్వాత ఇపుడు స్వాతంత్ర్య సిద్ధి తర్వాత ఆగమయుక్తముగా పూజలు జరిగే ఏర్పాట్లు చేయలేదు. ఇపుడు అసలు వీలుకాని స్థితిలో ఆయా పవిత్ర ఆలయాలు సక్రమంగా పూజలకు నోచుకోలేదు. అదే దాక్షిణాత్యాన అనేక దాడులు జరిగినా ఆ సంప్రదాయంని ప్రాణాలను పణంగా పెట్టి కాపాడుకున్నారు. అర్చకత్వం అనేది ఉద్యోగం కాదు ..అది కేవలం ఒక ఉద్యోగ నియమం అయితే ఆలయాలు వాటిని ఏర్పాటు చేసిన ఆ వ్యవస్థ యొక్క లక్ష్యము పూర్తిగా నిరూపయోగం అవుతుంది. మనం భాస కవి ఇత్యాది రచనలు చదివితే అందులో ఆలయాల స్థానాచార్యుల గూర్చి వస్తుంది. స్థానాచార్యులు నిర్ణయిం చాక అదే తుది నిర్ణయం..ఆలయాలను నడిపే మహోన్నత వ్యవస్థను మనం నేడు దేశంలో కోల్పోతున్నాము ప్రభుత్వ కబంధ హస్తాలలో ఆలయాలను వదిలివేసు కుని. వేదోక్తంగా జరపబడే పూజల్లో ఎవరు అయినా ఓ పుస్తకం కొట్టులో పుస్తకం కొన్నట్టు స్తోత్రాల పుస్తకాన్ని కొని మనం బట్టీయం వేసి చదివితే కలుగు ఫలితాలు?? హిందూ ధర్మ వ్యవస్థ కు మూల స్తంభము బ్రాహ్మణుడు ..అతడిని హిందూ సమాజంలో లేకుండాచేస్తే జరగాల్సిన అనర్థాలు జరుగుతాయి..దాని వల్ల హిందూ సమాజం ఏమయి పోతుందో చెప్పనలవి కాదు. వీర నరసింహ రాజు అద్భుతమైన విశ్లేషణతో కూడిన పోస్ట్ తరతరాలు గా పరంపరగా వస్తున్న ఆలయ సంప్రదాయం పరంపర గా ఉన్నవారికే తెలుస్తుంది చిన్ననాటి నుంచి స్వామి వైభవము స్వామి నిత్య తిరువరాధన ఎలా నిర్వహించాలి అనేది ఇంట్లో వివరంగా తెలుపుతారు కాబట్టి మాకు మా పూర్వీకుల మాటనే తిరుగులేనిది శ్రీరామ బాణం వంటిది చివరి శ్వాస వరకు ఆలయ ప్రతిష్టకు కట్టుబడి ఉంటాము ప్రాణము అయినా వదులుకుంటాము కానీ మా స్వామిని వదులుకోలేని స్థితి మాది ఎన్ని మాట లు వచ్చిన భరిస్తాము కానీ స్వామికి మా పూర్వీకులు ఎలా ఆరాధన వివిధ ఉత్సవాలు



కళ్యాణోత్సవం నిర్వహించారో మేము అదే విధంగా నిర్వహిస్తాము ఇప్పుడు కొందరు ఆందోళన జీవులు ఆందోళన చెందుతున్నారు అని భద్రాద్రి కానీ యాద్రాద్రి కానీ మరొకటి కానీ మా సంప్రదాయ వ్యవస్థను చిన్నాభిన్నం చెయ్యలేము వారు గ్రూపులు కట్టి చేస్తున్నది సనాతన సంప్రదాయ ద్రోహం అని వారికి ఎప్పుడు తెలుస్తుందో.

-సేనాధిపత్యం రమేష్

## అంగరంగ వైభవంగా రంగనాయక స్వామి

# వార్షిక బ్రహ్మోత్సవాలు..!

**కోరిన వారి కోర్కెలు తీర్చే కొంగుబంగారం రంగనాయక స్వామి..!**



**మచిలీపట్నం, జూన్ 18 (ఆంధ్రపత్రిక):** ఎంతో పురాతన పట్టణ మైన మచిలీపట్టణం లో వివిధ ప్రసిద్ధి చెందిన దేవాలయాలు ఉన్నాయి. బందరు నగరం అంటే ఆధ్యాత్మిక శోభతో పులకిస్తుంది. వారం రోజులపాటు కార్యనిర్వహణాధికారి, కందుల వేణుగోపాల రావు ఆధ్వర్యంలో వైభవోపేతంగా వివిధ భక్తి,ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. లలితా సహస్ర నామ పారాయణం చేయడం ఈ దేవాలయ ప్రత్యేకత. స్థానిక రాబర్ట్ సం పేట మెయిన్ రోడ్డు దగ్గర కొలువైన రంగనాయక స్వామి వారి దేవ స్థానానికి సుమారు 200 సంవత్సరాల పైగా చరిత్ర ఉంది.

**స్థల పురాణం:** ఈ దేవస్థానాన్ని బొమ్మ దేవర జమిందార్లు నిర్మించారని తెలుస్తోంది. కొంతమే రకు భూమిని వెచ్చా వారు (వైశ్యులు) దానం చేశారని పూర్వీకులు చెబుతారు. రాబర్ట్ సన్ అనే దొరవారు కృష్ణాజిల్లా కలెక్టర్ గా పనిచేసినప్పుడు దేవస్థాన అభివృద్ధికి విశేష కృషి సల్పారని ప్రతీతి. ఈ దేవస్థానంలో వైకాసన ఆగమ శాస్త్ర ప్రకారం ధూప దీప నైవేద్యాలతో నిత్య పూజా కార్యక్రమాలు జరుపు తారు. ధనుర్మాసంలో ముక్కోటి ఏకా దశి అధ్యయనోత్సవములు, గోదా కళ్యాణం లకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారిని సేవించి తరిస్తారు. ఈ దేవాలయంలో శ్రీ ఆంజనేయస్వామి శ్రీ గరుత్మంతుల వార్ల ఉపాళములు ఉన్నవి స్వామివారి కల్యాణ మండ పము, మూడంతస్తుల రాజగోపురం ఉంది. విశాలమైన ఆవరణలో ఈ దేవాలయంలో శ్రీ ఆంజనేయస్వామి, శ్రీ గరుత్మంతుల వార్ల ఉపాలయాలు ఉన్నాయి. విశాలమైన ఆవరణలో చుట్టూ చెట్లతో దేవాలయం చాలా ఆకర్షణీయంగా అందంగా భక్తులకు దర్శనం ఇస్తుంది. జ్యేష్ఠ మాసంలో వార్షిక బ్రహ్మోత్సవాలు జ్యేష్ఠ శుద్ధ దశమి మొదలు బహుళ తదియ వరకు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. దేవాలయం విద్యుత్ దీప కాంతులతో దగద్ధ యమానంగా అలరారుతూ భక్తుల్ని విశేషంగా ఆకర్షిస్తోంది. రంగడు గుడి అంటే బందరు నగరానికి విశిష్ట ఖ్యాతి ఉంది. అంతేగాక ఉగాది శ్రీరామనవమి తొలి ఏకాదశి దసరా నవరాత్రులు కార్తీక మాసం వగైరా పండుగలు యధావిధిగా జరుపబడుతున్నాయి. ఆలయ ఈవో కందుల వేణుగోపాలరావు ఆధ్వర్యంలో దేవాలయం దినదినాభివృద్ధి చెందుతూ పలువురు భక్తుల మన్ననలు ప్రశంసలు పొందుతోంది. ఈ దేవస్థానానికి ముఖ్య ఆదాయం వనరులు దేవ స్థానం నందు గల ఖాళీ స్థలములు, షాపుల నుండి వచ్చుచున్నవి. ఈ ఆలయము 6 ఏ దేవ స్థానముగా పబ్లిష్ కాబట్టి రాజ మహేం ద్రవరం శ్రీయుత ప్రాంతీయ సంయుక్త కమిషనర్ వారి పరిపాలనలో ఉన్నది. ఇంతటి ఘన చరిత్ర గల శ్రీ భూనీలా పరివార సమేత శ్రీ రంగనాయక స్వామి వారికి వైకాసన ఆగమ పంచాహ్నిక దీక్షతో వార్షిక బ్రహ్మోత్సవాలు 16- 6 -2024 ఆదివారం నుండి 22- 6-24 శనివారం వరకు స్థానిక రాబర్ట్ సన్ పేట నందు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రాష్ట్ర గనులు భూగర్భ ఎక్సైజ్ శాఖ మాత్యులు కొల్లు రవీంద్ర ముఖ్యఅతిథిగా హాజరగుతున్నారు. విశిష్ట అతిథులుగా రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మాత్యులు ఆనం రామ





నారాయ ణరెడ్డి, మచిలీపట్నం లోక్ సభ సభ్యులు వల్లభనేని బాలశౌరి, ప్రత్యేక అతిధులుగా దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీరామ సత్యనారాయణ, రీజినల్ జాయింట్ కమిషనర్‌కే సుబ్బారావు, ఉప కమిషనర్ ఎం విజయరాజు, సహాయ కమిషనర్ కే శాంతి, తనిఖీ అధికారి కే శ్రీనివాస రావు విచ్చేస్తున్నారు. 19వ తేదీ బుధవారం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ రంగనాయక స్వామి వారి కళ్యాణ మహోత్సవం తమ్మన సోమశేఖర పవన్ కుమార్ కృష్ణవేణి దంపతులు, నూకల బాబురావు దేవి దంపతులు కొప్పుల శ్రీరంగ రాధాకృష్ణ కమల కుమారి దంపతు లు, వేముల పల్లి మధుసూదన్ రావు సుప్రియ దంపతులు, వేముల పల్లి రాజశేఖర్ దంపతులు, పుప్పాల సూర్య అంకినీ వరప్రసాద్ దంపతులు, ఘనంగా నిర్వహిస్తున్నారు.

20వ తేదీ గురువారం రాత్రి 7 గంటలకు వైభవంగా రథోత్సవం విద్యుత్ దీపక అలంకారాలతో బాణసంచాలతో సన్నాయి మేళాలతో నిర్వహించడం జరుగుతోంది. గుడివాడ బెల్లపాడు వారిచే వేతాలను నృత్య ప్రదర్శనలు భీమవరం వారిచే తీన్మార్ డబ్బులు గుంటూరు జిల్లా అత్తోట పొత్తూరు వాస్తవ్యులు మాస్టర్ సనకా ప్రసాద్ చే మురళి కోలాటం నిర్వహిస్తారు. 21వ తేదీ శుక్రవారం ధ్వజారోహణం నిర్వహించడం జరుగుతుంది. హనుమంతు వాహనంపై స్వామివారిని ఊరేగిస్తారు. 22వ తేదీ శనివారం రాత్రి 7 గంట లకు ద్వాదశ ప్రదక్షిణలు పుష్పయా గ ఉత్సవం ఘనంగా నిర్వహిస్తారు. పై కార్యక్ర మాలు అన్నీ ఉప ప్రధాన అర్చకులు ముత్తెవి శ్రీనివాస చార్యు లు, ముత్తేవి దివ్య సీతారామ శేషు కుమార్, కండవల్లి అభిరామ్లు వారిచే నిర్వహించడం జరు గుతుంది. 24వ తేదీ సోమ వారం మధ్యాహ్నం భక్తులకు అన్న సమారాధన కార్యక్రమం నిర్వహి స్తామని ఆలయ యువ కందుల వేణుగోపాల రావు తెలిపారు.





# సకాలంలో గృహనిర్మాణాలు పూర్తి చేస్తాం

- గృహనిర్మాణాలు సకాలంలో పూర్తీ చేయటానికి కార్యా చరణ ప్రణాళిక రూపొందించాలి
- గృహనిర్మాణ శాఖపై ఉన్నత స్థాయి సమీక్షలో గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు.పార్ధసారధి ఆదేశం

**విజయవాడ, జూన్ 18 (ఆంధ్రపత్రిక):**రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న గృహాలను సకాలంలో పూర్తీ చేయటానికి అవసరమైన కార్యాచరణ ప్రణాలికను రూపొందించాలని రాష్ట్ర గృహనిర్మాణ,సమాచార పౌర, సంభందాల శాఖ మంత్రి కొలుసు.పార్ధ సారధి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర గృహనిర్మాణ సమాచార పౌర, సంభందాల శాఖ మంత్రిగా ఇటీవల భాద్యతలు స్వీకరించిన మంత్రి పార్థసారధి మంగళవారం గృహనిర్మాణ సంస్థ ప్రధాన కార్యాలయంలో గృహనిర్మాణ సంస్థలో అమలు జరుగుతున్న అభివృద్ధి పనులపై ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర గృహనిర్మాణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజేయ్ జైన్, గృహనిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీమహమ్మద్ దివాన్ మైదెన్, రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ గిరీష, ఇతర ఉన్నతాధికారులు, పశ్చిమగోదావరి, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల గృహనిర్మాణ శాఖ హెడ్‌లు, పాల్గొన్నారు. లబ్దిదారులకు అన్ని సౌకర్యాలుతో గృహాలు నిర్మించే భాద్యత ప్రభుత్వానిపై ఉందని, అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి, లబ్దిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించ టానికి చర్యలు తీసుకోవాలని మంత్రి సూచిం చారు. నిర్మాణాలు ఏ దశలో ఉన్నాయి, ప్రతి కాలానికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించటానికి తీసుకోవాల్సిన చర్యలపై నివేదికలు సిద్ధం చేయాలని ఆయన సూచించారు. గృహనిర్మాణాలు సాకాలంలో పూర్తీ చేయటా నికి అవసరమైన సిబ్బంది ఉండాలని, క్షేత్ర స్థాయిలో పనిచేయాల్సిన సిబ్బందని ఏ విధంగా నియమించుకోవాలి. ఇతర ప్రభుత్వ విభాగాలులో పనిచేస్తున్న సిబ్బందిని డెప్యుటేషన్‌లో తీసుకోవటం, రిటైరు అయిన ఉద్యోగులను పౌర సేవల ద్వారా తీసుకోవటం తదితర అంశాలపై నివిదిక తయారు చేయాలని, దానిపై ముఖ్యమంత్రితో చర్చించి అవసరమైన చర్యలు తీసుకుందామని మంత్రి తెలియ చేశారు. కాలనీలలో మౌలిక సదుపాయాలు కలుగ చేయడానికి కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించటానికి గల అవకాశాలపై నివేదికలు రూపొందించాలని, కేంద్ర మంత్రులు, అధికారులుతో చర్చించి నిధులు విడుదల అయ్యే విధంగా కృషి చేద్దామని మంత్రి అధికారులకు సూచించారు. ఆప్షన్-3 కింద నిర్మాణాలు చేపడుతున్న గుత్తెదారులతో సమావేశాలు నిర్వహించాలని, వారితో చర్చించి సకాలంలో గృహాలు పూర్తీ చేయటానికి అవసరమైన అన్ని చర్యలను తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్ర గృహనిర్మాణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ సంస్థలో అమలు జరుతున్న అభివృద్ధి కార్యకలాపాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రికి వివరించారు. లబ్దిదారులకు మరింత సౌకర్యవంతంగా గృహాలు నిర్మించటానికి అవసరమైన కార్యాచరణను రూపొందించి నివిదేకను త్వరలో అందచేస్తామని మంత్రికి తెలియచేశారు. మంత్రిగా పదవీ భాద్యతలు స్వీకరించిన తరువాత తొలిసారిగా గృహనిర్మాణ సంస్థ ప్రధాన కార్యాలయానికి వచ్చిన మంత్రికి గృహనిర్మాణ శాఖ అధికారులు,సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు.

## కేంద్రం దిగి వచ్చే వరకు

# ఉద్యమం చేయాలి

**ఆల్ ఇండియా జైహింద్ పార్టీ వ్యవస్థాపక ఫౌండర్ ఎన్.దశరథరామ్ రెడ్డి**



**విజయవాడ, జూన్ 18 (ఆంధ్రపత్రిక):** అసెంబ్లీ మొదటి సమావేశంలో ప్రత్యేక హెూదా, ఉమ్మడి రాజధాని తీర్మానం పెట్టాలని, కేంద్రం దిగి వచ్చే వరకు ఉద్యమం చేయాలని ఆల్ ఇండియా జైహింద్ పార్టీ వ్యవస్థాపక ఫౌండర్ ఎన్.దశరథరామ్ రెడ్డి డిమాండ్ చేశారు. వచ్చే నెలలో ఉద్యమం తీవ్రతరం చేయాలని, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు మూయించాలని కోరారు. మంత్రులు, ఎమ్మెల్యే ల తో పాటు ప్రజా ప్రతినిధుల ఇళ్లను ముట్టడించాలని పిలుపునిచ్చారు. ఆల్ ఇండియా జైహింద్ పార్టీ వ్యవస్థాపక ఫౌండర్ ఎన్.దశరథరామ్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం విజయవాడలో అఖిలపక్షం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు పెన్ డౌన్ సమ్మె తో పాటు మిలియన్ మార్చ్ చేయాలన్నారు. కేంద్రంలో అనధికార బిల్లు పెట్టి హెూదా అడగాలని, ఉమ్మడి కార్యాచరణ సంఘాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో షేక్ ముస్తఫా, సమాజ్ వాది పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మర్రి రాజా శ్రీనివాసరావు , ప్రత్యేక హెూదా జాయింట్ యాక్షన్ కమిటీ స్టేట్ కన్వీనర్ గొల్లపల్లి ఫణి రాజు, ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ కందుల పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ పిలుస్తోంది..

# బడిబాట కార్యక్రమం



**విజయవాడ,జూన్ 18(ఆంధ్రపత్రిక):** విజయవాడలోని అజిత్‌సింగ్ నగర్‌లో మంగళవారం అంగన్వాడీ పిలుస్తోంది.. బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వి.విజయ ఓ ప్రకటనలో తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల ప్రాధాన్యాన్ని తెలియజేస్తూ, చిన్నారుల తల్లులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక ర్యాలీ నిర్వహిం చామన్నారు. అంగన్వాడీ కేంద్రంలో అయిదేళ్లు నిండి, పూర్వ ప్రాథమిక విద్య పూర్తయిన పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని కూడా నిర్వహించి, పిల్లలకు పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో 59వ డివిజన్ అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థిని విద్యార్థులకు

# విద్యా దీవెన కిట్లను పంపిణీ

**పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్**





**కలిదిండి, జూన్ 18(ఆంధ్రపత్రిక):** ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కలిదిండి మండలం ఆరు తెగల పాడు గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు విద్యా దీవెన కిట్లను నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను, వినియోగించుకుంటూ చదువు చెప్పిన గురువులకు, చదివిన పాఠశాలకు మంచి పేరు తేవాలని, అలాగే మంచి నడవడికతో తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన కొనియాడారు. అనంతరం ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ పాఠశాల ఆవరణంలో మొక్కనాటారు.ఈ కార్యక్రమంలో, గ్రామ సర్పంచ్ పేటేటి స్వర్ణ కుమారి, కలిదిండి మండల పార్టీ అధ్యక్షులు పోకల జోగిరాజు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వల్లభనేని శ్రీనివాస్ చౌదరి(నాని) మరియు పేటేటి కనక లింగేశ్వరరావు, పేటేటి వరుణ్ కుమార్, షణ్ముఖ, మరియు ఎన్డీఏ కూటమి నాయకులు, పాఠశాల సిబ్బంది, జిల్లా విద్యాశాఖ సిబ్బంది, మండల రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అమేజాన్ ఫ్రెష్ సేవలు విస్తరణ



**ఏలూరు,జూన్ 18(ఆంధ్రపత్రిక):** పండ్లు, కూరగాయలు, చిల్డ్ ఉత్పత్తులు, సౌందర్యం, బేబీ, పర్సనల్ కేర్, పెట్ ఉత్పత్తులు, ఇతర నిత్యావసరాలు వంటి తడి మరియు పొడి కిరాణా సరుకుల యొక్క ఫుల్-బాస్కెట్ కిరాణా సరుకుల సర్వీస్ అమేజాన్ ఫ్రెష్ 130కి పైగా నగరాలకు విస్తరించినట్లు అమేజాన్ ఇండియా ప్రకటించింది. అమేజాన్ ఫ్రెషన్ ఇన్ డైరెక్టర్ శ్రీకాంత్ శ్రీ రామ్ మాట్లాడుతూ అమేజాన్ ఫ్రెష్ సెల్లర్స్ పండ్లు కూరగాయలను 11,000కి పైగా రైతుల నుండి సేకరిస్తారన్నారు. '4-స్టెప్ నాణ్యతా తనిఖీ' ద్వారా ఉత్పత్తి యొక్క నాణ్యతను నిర్ధారిస్తారన్నారు. అంబాలా, ఔరంగాబాద్, హెూషియార్ పూర్, ధార్వాడ్, ఉనా,

amazon fresh

సూరి వంటి 130 కి పైగా నగరాల్లో ఈ సేవలు అందిస్తున్నట్టు ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు. ఇతరులు తమ వారపు/ నెలవారీ బాస్కెట్‌ను రూపొందిస్తున్నప్పుడు అమేజాన్ ఫ్రెష్ సెల్లర్స్ బ్యాంక్ భాగస్వాముల నుండి ఉత్తేజభరితమైన డీల్స్ పొందుతారన్నారు. అమేజాన్ ఫ్రెష్ భారతదేశంలో కిరాణా షాపింగ్ ను పునః రూపుదిద్దుతోందన్నారు. భారతదేశంలో 130 పట్టణాల్లో మా కస్టమర్స్ యొక్క ఇంటి ముంగిటకు మేము తాజా ఉత్పత్తి మరియు నిత్యావసరాలు తెస్తాం అన్నారు. కస్టమర్స్ కు సేవలు అందించడానికి విస్తరణ దృష్టి కేంద్రీకరణలు తమ నిబద్ధతను ప్రదర్శిస్తాయనీ, తాజా ఉత్పత్తి నాణ్యతా ఉత్పత్తులపై. మరియు నిత్యావసరాల కోసం ఉత్తమమైన ఆన్ లైన్ షాపింగ్ అనుభవాన్ని వారికి అందిస్తామన్నారు. ఇంకా, కస్టమర్స్ క్యాష్ బాక్, ఆఫర్స్, బ్యాంక్ డిస్కౌంట్స్ నుండి ప్రయోజనాలు పొందవచ్చునని చెప్పారు.

# ఇప్పీ తాజా ప్రచారం ఇప్పీ టాస్

**ఆవిష్కరించిన రాహుల్ ద్రవిడ్, జస్ప్రీత్ బుమ్రా సూర్య కుమార్ యాదవ్**





**నెల్లూరు,జూన్ 18(ఆంధ్రపత్రిక):** సన్‌ఫీస్ట్ ఇప్పీ తమ ఇన్‌స్టాగ్రామ్‌లో తమ తాజా ప్రచారం 'ఇప్పీ టాస్' గురించి వెల్లడించింది. ప్రచారం గురించి ఐటిసి లిమిటెడ్ స్నాక్స్, నూడుల్స్ పాస్తా, ఫుడ్ బిజినెస్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ కవితా చతుర్వేది మాట్లాడుతూ సన్‌ఫీస్ట్ ఇప్పీ సన్ ఫీస్ట్ నుండి ప్రముఖ ఇన్‌స్టంట్ నూడిల్ పాస్తా బ్రాండ్, దేశంలో ఎక్కువ మంది ఇష్టపడే క్రికెటర్లు -రాహుల్ ద్రవిడ్, జస్ప్రీత్ బుమ్రా సూర్య కుమార్ యాదవ్‌లతో తీర్చిదిద్దిన సరికొత్త ప్రచారంతో ఇది తిరిగి వచ్చిందన్నారు. ఈ వినోద భరితమైన ప్రచారంతో క్రికెట్ ఉత్సాహం తారాస్థాయి చేరుకుందన్నారు.జస్ప్రీత్ బుమ్రా సూర్య కుమార్ యాదవ్ తమ ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్స్‌లో 'ది టాస్' గురించి పంచుకున్న పోస్ట్‌ల వెనుక రహస్యం తెలుసుకోవా లనే ఆసక్తితో ఇప్పటివరకు ఇంటర్నెట్‌లో ఆసక్తి నెలకొంది అన్నారు. ఆటగాళ్ల పోస్ట్‌ల వెనుక అర్థం తెలియక సతమతమైన అభిమానుల ఆసక్తిని మరింత పెంచుతూ, ఇతరులు కూడా దీనిపై వైరల్ చేశారన్నారు. ఈ నూతన ప్రచారంలో రాహుల్ ద్రావిడ్ ప్రారంభించారన్నారు. ఐటీసి సన్ ఫీస్ట్ ఇప్పి నూతన టీవీసి అందరినీ ఆకట్టుకుంటుందని చెప్పారు.

## అగ్రహారం గ్రామంలో

# కీర్తిశేషులు కాళ్లపాలెం డాక్టర్ విగ్రహావిష్కరణ



**కైకలూరు, జూన్ 18 (ఆంధ్రపత్రిక):** స్థానిక మండల పరిధిలోని వరాహపట్నం గ్రామపంచాయతీ పరిధిలో గల, అగ్రహారం స్థానిక నియోజకవర్గ పరిధిలో పేదల డాక్టర్ గా ప్రసిద్ధి పొందిన కీర్తిశేషులు బత్తిన నరసింహారావు అలియాస్ కాళ్లపాలెం డాక్టర్ విగ్రహావిష్కరణ స్థానిక ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ మరియు వారి కుటుంబ సభ్యులు చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆవిష్కరణ కార్యక్రమంలో, పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే కామినేని స్థానిక సభలోని వక్తలతో కలిసి మాట్లాడుతూ, స్థానిక నియోజకవర్గ పరిధిలో పేదవాడి ఆరోగ్యానికి భరోసానిచ్చిన పూర్తి ప్రదాత కాళ్ల పాలెం డాక్టర్ అని కొనియాడారు. వైద్య వృత్తిలో తనదైన ముద్ర వేసుకుని పేదవాడి మనసుకు దగ్గరైన ఏకైక వైద్యుడిగా ఆయన కీర్తి గడించారు. అటువంటి వైద్యుని విగ్రహ ఆవిష్కరణ తన సొంత గ్రామ పరిధిలోని అగ్రహారం నందు ఆవిష్కరించటం ఎంతో సంతోషంగా ఉందని తెలియజేస్తూ, ప్రస్తుత వైద్య వృత్తిలో ఉన్నటువంటి వైద్యులందరూ ఆయనను ఆదర్శంగా తీసుకుని ప్రతి పేదవాడికి ఆరోగ్యపరంగా మానసికంగా సేవలందిస్తూ, వైద్య వృత్తికి వన్నె తెచ్చేలా ముందుకెళ్లాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాళ్ల పాలెం డాక్టర్ కుటుంబ సభ్యులు, స్థానిక నియోజకవర్గ పరిధిలోని గౌడ సామాజిక వర్గానికి చెందిన పలువురు పెద్దలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జూపూడి, కిలేశపురం గ్రామాల్లో ఎన్డీఏ విజయోత్సవ వేడుకలు



**మైలవరం, (ఇబ్రహీంపట్నం): జూన్ 18: (ఆంధ్రపత్రిక):** ఇబ్రహీం పట్నం మండలం జూపూడి, కిలేశపురం గ్రామాల్లో ఎన్డీఏ మహా కూటమి విజయోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆ గ్రామాల్లో విజయోత్సవ ర్యాలీలు నిర్వహించారు. ముందుగా అన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు పదవి బాధ్యతలు చేపట్టడంతో పాటు, మైలవరం నియోజకవర్గంలో ఎమ్మెల్యే కృష్ణ ప్రసాదు భారీ మెజార్టీతో గెలుపొందిన కారణంగా విజయోత్సవ వేడుకలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఆ గ్రామాల్లో భారీగా అన్నదానం నిర్వహించారు. కేకులను కట్ చేసి అందరూ పంచుకున్నారు. జోడెడ్ల బండిపై ఎమ్మెల్యే కృష్ణ ప్రసాదునీ ఊరేగింపు నిర్వహించారు. ఎమ్మెల్యే కృష్ణప్రసాదుని శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణ ప్రసాదు మాట్లాడుతూ మైలవరం నియోజవర్గ ప్రజల ఆదరాభిమానాలు మరువలేనన్నారు.

ప్రజల ఆకాంక్షల మేరకు మైలవరం నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), ఎన్డీఏ మహాకూటమి నాయకులు, బిజెపి, జనసేన, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులందరూ పాల్గొన్నారు.

## కంభంపాడు గ్రామంలో పారిశుద్ధ్య పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు



**ఎ కొండూరు జూన్ 18( ఆంధ్రపత్రిక):** ఎ కొండూరు మండలంలోని కంభంపాడు దళిత వాడలో దీర్ఘకాలికంగా ఉన్న డ్రైనే జివర్షాకాలం వస్తే మురుగునీరు చేరి దోమలు వ్యాప్తి చెంది ప్రజలు అనేక రోగాలబారిన పడుతున్నామని, ఆ మురిగు నీరు ఇళ్లల్లోకి వస్తున్నాయని వారి బాధలను ఎమ్మెల్యే కొలికిపుడి శ్రీనివాసరావుకు తెలియజేశారు. వెంటనే ఎమ్మెల్యే కొలికిపుడి శ్రీనివాసరావు స్పందించి తన సొంత నిధులతో డ్రైనేజీపనులను కొబ్బరి కాయ కొట్టి మంగళవారం పనులు ప్రారంభించారు. అలాగే గతంలో కూడా తిరువూరు నియోజవర్గంలో ప్రజలు సమస్యలతో సతమతమవుతున్నప్పుడు వారి సమస్యలను తమ సొంత నిధులతో పరిష్కరించారు. అలాగే తిరువూరు నియోజకవర్గ అభివృద్ధి కోసం భావితరాల భవిష్యత్తు కోసం అనునిత్యం కృషి చేస్తానని ఎమ్మెల్యే కొలికిపూడి శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్యం, మంచినీటి సరఫరా, అవగాహన కార్యక్రమం



**ఆగిరిపల్లి ,జూన్ 18 (ఆంధ్రపత్రిక) :** ఆగిరిపల్లి ఎంపీడీవో కార్యాలయంలో డీ ఎల్ పి ఓ సుందరి ఈరోజు మండల అధికారుల తో సమావేశమై ఇంటి పన్ను వసూళ్లు, కొళాయి పన్ను వసూళ్లు, మంచి నీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణపై, విశ్వకర్మ అప్లికేషన్ల పై, రాబోయే వర్షాకాల సీజన్లో మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు తమ గ్రామాలలో పారిశుధ్య కార్యక్రమము పై అవగాహన, వీధి దీపాల నిర్వహణ కార్యక్రమం నిర్వహించారు . . ఈ అవగాహన కార్యక్రమంలో మండల అధికారులు అందరూ పాల్గొన్నారు.

## గోవధకు బాధ్యులైన వారిని గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

### వి హెచ్ పి, బజరంగ్ దళ్ , శివశక్తి సంఘాల కార్యకర్తలు



**బంటుమిల్లి ,జూన్ 18 (ఆంధ్రపత్రిక) :** బక్రీద్ పండుగ సందర్భంగా కొంతమంది మత పెద్దలు గోవధ చట్టాన్ని ధిక్కరిస్తూ గోవులను సంహరించేందుకు సిద్ధపడ్డారని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మంగళవారం నాడు స్థానిక తహసిల్దార్ రవికుమార్ కు, వి హెచ్ పి, బజరంగ్ దళ్, శివశక్తి సంఘాలకు సంబంధించిన కార్యకర్తలు వినతిపత్రం సమర్పించారు. ఈ సంఘటనపై పూర్తి విచారణ జరిపి గోవధకు బాధ్యులైన వారి పైన గోవధ చట్టాన్ని, అధికారుల హెచ్చరికలు ధిక్కరించి గోవధకు కు పాల్పడిన వారిని గోహత్యా చేసిన వ్యక్తిని గుర్తించి అరెస్టు చేసి అం దరిపైనా కఠినమైన చర్యలు తీసు కోవాలని వి హెచ్ పి, బజరంగ్ దళ్, శివశక్తి కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు. తాసిల్దార్ కి వినతి పత్రం సమర్పిం చే వారిలో వి హెచ్ పి మండల కన్వీనర్..

ఇల్లూరి నాగబాబు, బిజెపి మండల పార్టీ కన్వీనర్ బండ్రెడ్డి ఆంజనేయులు సమరసత సేవా ఫౌండేషన్ మండల కన్వీనర్.. పడమట శ్రీనివాసరావు.. బిజెపి మండల ఉపాధ్యక్షులు... మురాల వెంకటేశ్వరరావు.. బిజెపి మండల కార్యదర్శి వల్లబు రంగయ్య.. మరియు వివిధ సంస్థల కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రెవిన్యూ, వసతి, ఐటి విభాగాలపై ఇఓ సమీక్ష

### - రద్దీ సమయంలో బయట క్యూ లైన్‌లను పర్యవేక్షణపై ప్రత్యేక ఏఇఓ



**తిరుమల,జూన్ 18 ( ఆంధ్రపత్రిక):** టీటీడీ రెవెన్యూ-పంచాయతీ రాజ్, రిసెప్షన్, ఐటి విభాగాలపై టీటీడీ ఇఓ జె. శ్యామలరావు మంగళవారం సమీక్షించారు. తిరుమలలోని గోకులం విశ్రాంతి భవనంలో ఆయన జెఇఓలు గౌతమి, వీరబ్రహ్మం, సివిఎస్ఓ నరసింహ కిషోర్ లతో కూడి ఆయా శాఖల అధిపతులతో సమీక్షిం చారు. అనంతరం వారికి పలు కీలక సూచనలు చేశారు. శ్రీవారి మెట్టు కాలిబాట మార్గంలో 1200వ మెట్టు వద్ద దివ్యదర్శనం టోకెన్ల స్కానింగ్‌ను పునఃప్రారంభించాలని ఐటీ విభాగానికి ఇఓ సూచించారు. ఏపీఎస్ఆర్టీసీ, టూరిజం కోటాలో ఎలాంటి దుర్వినియోగం జరగకుండా చూడాలని ఆయన విజిలెన్స్ విభాగాన్ని ఆదేశించారు.

తరచూ వసతి గృహా లు తీసుకుంటున్న వారి జాబితాను సిద్ధం చేయాలని ఆయన అధికారులకు సూచించారు. అదే విధంగా భక్తుల సౌకర్యాలను దుర్వినియోగం చేస్తూ పదేపదే గదులు తీసుకుంటున్న దళారులను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన విజిలెన్స్ అధికారులని ఆదేశించారు. అనంతరం నారాయణగిరి షెడ్‌ల వద్ద వైకుంఠం కంపార్ట్‌మెంట్‌ల మాదిరిగానే ఎలక్ట్రానిక్ డిస్‌ప్లే బోర్డును భక్తుల సమాచారం కోసం ప్రదర్శించాలని సంబంధిత అధికారులకు సూచించారు. రెవెన్యూ-పంచాయతీ రాజ్ శాఖపై సమీక్షించిన ఆయన, తిరుమల స్థానికులకు కేటాయించిన ఇళ్లు, హోటళ్లు, వాణిజ్య దుకాణాలు, వాటి అద్దెలు, డోనర్ కాటేజీలకు సంబంధించి భూముల కేటాయింపు, ముడి సరుకుల అనుమతుల గురించి సంబంధిత అధికారులు ఇఓకు వివరించారు. యాత్రికుల రద్దీ అధికంగా ఉండి దాదాపు ఐదు కిలోమీటర్లకు పైగా విస్తరించి ఉన్న క్యూ లైన్‌లను పర్యవేక్షించడానికి తక్షణమే ఒక అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (ఏఈఓ)ని ప్రత్యేకంగా నియమించాలని ఇఓ ఆదేశించారు. ఆరోగ్యం, అన్నప్రసాదం, శ్రీవారి సేవకు చెందిన అధికారులతో కూడిన ఓ బృందం ఏ ఈ ఓ తో ఎప్పటి కప్పుడు సమన్వయించుకుంటూ ఉండి భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సరైన సమాచారంతో త్వరగా దర్శనం కల్పించడానికి కృషి చేయాలనిఆయన చెప్పారు.

**ఇఓ తనిఖీలు :** అనంతరం ఇఓ అధికారులతో కలిసి మంగళవారం సాయంత్రం జనతా క్యాంటీన్లు, హోటళ్లను పరిశీలించి యాత్రికులకు వడ్డించే తినుబండారాల ఖరీదు, బయట బోర్డులపై ప్రదర్శించిన ధరలను పరిశీలించారు. శిలా తోరణం వద్ద ఉన్న క్యూ లైన్లు, నారాయణగిరి అతిథి భవనాలు నెం.3, శేషాద్రి నగర్ కాటేజీలను ఆయన పరిశీలించారు. ఇఓతో పాటు జెఇఓ వీరబ్రహ్మం, సీవీఎస్ఓ నరసింహకిషోర్, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఈ2 జగదీశ్వర్ రెడ్డి, ఈఈలు శ్రీనివాస్, జగన్మోహన్ రెడ్డి, శ్రీహరి, డీఈ ఎలక్ట్రికల్ రవిశంకర్ రెడ్డి, సీపీఆర్ఓ డాక్టర్ టి రవి తదితరులున్నారు. అంతకుముందు తనిఖీలు సమీక్షా సమావేశాల్లో ఆయా శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## పీఎం కిసాన్ నిధుల విడుదల ప్రత్యక్ష ప్రచారం



**కోరుకొండ, జూన్ 18 (ఆంధ్రపత్రిక) :** కోరుకొండ మండలం శ్రీరంగపట్నం రైతు భరోసా కేంద్రం నందు మంగళవారం భారత ప్రధానిచే 17వ విడత పి. ఏం. కిసాన్ నిధులు విడుదల ప్రత్యక్ష ప్రచార కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వ్యవసాయ శాఖ కోరుకొండ సబ్ డివిజన్ అసిస్టెంట్ డైరెక్టర్ బికే మల్లికార్జునరావు రైతులకు ఈకార్యక్రమం పట్ల అవగాహన కల్పించారు. మండల వ్యవసాయాధికారి ఏ గౌరీదేవి, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైతన్నలకు మోదీ" పీఎం కిసాన్" భరోసా



**ఆగిరిపల్లి ,జూన్ 18 (ఆంధ్రపత్రిక) :** ఆగిరిపల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు కొవ్వలి బాబురావు మాట్లాడుతూ ఈరోజు పిఎం కిసాన్ పథకం కింద వ్యవసాయదారులకు మన దేశ ప్రధాన మంత్రి ఉత్తరప్రదేశ్ లోని వారణాసి వేదికగా కేంద్ర వ్యవసాయ రైతు సంక్షేమ శాఖ శివరాజ్ సింగ్ చౌహాన్ తో కలసి " 17వ విడత "పీఎం కిసాన్ నిధులు విడుదల చేశారని రైతులకు తమ వ్యవసాయం పెట్టుబ డులకు ఎంతో ఆదుకుం టాయని, వ్యవసాయ రంగాన్ని ఉన్న తంగా తీర్చిదిద్దటమే మోదీ లక్ష్యమని , అర్హత గల ప్రతి రైతుకు మూ డు విడుదలగా 6000 రూపాయలు విడుదల చేస్తారని తెలిపారు. ఆగిరి పల్లి మండల అగ్రికల్చర్ ఆఫీసర్ చెన్నారావు మాట్లా డుతూ మండలంలో 8008 మంది రైతులకు గాను 1కోటి 60 లక్షల 16 వేల రూపాయలు రైతులు ఖాతాలో జమ అవుతాయని తెలిపారు.

## రావిచర్లలో విద్యార్థులకు బుక్స్ పంపిణీ

**నూజివీడు,జూన్ 18 (ఆంధ్రపత్రిక) :** నూజివీడు మండలంలోని రావిచర్ల గ్రామం లో ప్రభుత్వ పాఠశాలలో బుక్స్ పంపిణి కాపా శ్రీనివాసరరావు హెడ్ మాష్టర్ షరీఫ్, ముల్లంగి మోషే రామకృష్ణ వెంకట్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కాళీపట్నం సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో అన్న సంతర్పణ



**నరసాపురం/మొగల్తూరు జూన్ 18(ఆంధ్రపత్రిక):** పశ్చిమ గోదావరి జిల్లా మొగల్తూరు మండలం కాళీపట్నం గ్రామంలో శ్రీ వల్లి దేవసేన దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయం నందు మంగళవారం ఉదయం కాళీపట్నం గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ మెరుగుమువ్వల పెద్దిరాజు- వెంకటలక్ష్మి దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు ఘనంగా నిర్వహించి వారి ఆర్థిక సహకారంతో ఆలయ ఆవరణలో భారీ అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు.

## తిరుపతిలో ఐయంపిసిసి సమావేశం నిర్వహించిన ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో



**తిరుపతి,జూన్ 18 (ఆంధ్రపత్రిక) :** ఔట్‌రీచ్ ప్రతిస్పందనల దిశగా సమిష్టి మరియు సమిష్టి ప్రయత్నాలు ఆ సమయంఎంత అవసరమో తెలియచేస్తున్నాయని నొక్కి చెప్పిన ADG రాజిందర్ చౌదరి. ఆంధ్రప్రదేశ్‌లోని టెంపుల్ సిటీ తిరుపతిలోని రాష్ట్రీయ సేవా సమితి భవనంలో ఈరోజు ఇంటర్ మీడియా పబ్లిసిటీ కోఆర్డినేషన్ కమిటీ ఐయంపిసిసి సమావేశం జరిగింది. ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో, ఆంధ్రప్రదేశ్ నిర్వహించిన ఈ సమావేశానికి అడిషనల్ డైరెక్టర్ జనరల్ (రీజియన్) PIB AP రీజియన్, రాజిందర్ చౌదరి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా శ్రీ రాజిందర్ చౌదరి మాట్లాడుతూ, ప్రభుత్వ ఆధ్వర్యంలోని వివిధ సంస్థలు మెరుగైన సమన్వయం మరియు సమాచారాన్ని సమిష్టిగా పంచుకోవడానికి వేదికను అందించడానికి, అలాగే కమ్యూనికేషన్‌లో సంక్షోభం మరి యు ప్రతికూల వార్తలను నియంత్రించడానికి ఐయంపిసిసి సమావే శం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అలాగే కేంద్ర మరియు రాష్ట్ర మీడియా యూనిట్ల ఆధ్వర్యంలోనిPSUలలో ప్రతి సంస్థలో చేపడుతున్న వివిధ కార్యకలాపాలు మరియు చొరవలను హైలైట్ చేయడం కూడా దీని లక్ష్యమన్నారు. మంచి PR నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేయడంపై ఉద్ఘాటిస్తూ, మెరుగైన మీడియా ఏకీకరణ మరియు సినర్జీ ఖచ్చితంగాఆశించిన ఫలితాలు సాధిస్తుందని ఆయన అన్నారు. ప్రభుత్వ విధానాలు, కార్యక్రమాలుమరియు వాటి విజయాల గురించి ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాకు సమాచారాన్ని చేరవేసే ఆదేశంతో విజయవాడలోని పత్రికా సమాచార కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ మరియు సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్, ఏపీ రీజియన్ ప్రాంతీయ కార్యాలయంతో ఆయన పాత్ర మరియు విధులను హైలైట్ చేశారు. పిఐబి ప్రభుత్వానికి మరి యు మీడియాకు మధ్య ఇంటర్‌ఫేస్‌గా పనిచేస్తుందని, మీడియాలో ప్రతిబింబించేలా ప్రజల స్పందనపై ప్రభుత్వానికి అభిప్రాయాన్ని అందించడానికి కూడా ఇది ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వ శాఖలు, పీఎస్‌యూలు, మీడియా యూనిట్లలోని వాటాదారులందరి మధ్య సమగ్ర కమ్యూనికేషన్ మరియు మేనేజ్‌మెంట్ వ్యూహాన్ని రూపొం దించడం, ప్రభుత్వ సంక్షేమ చర్యలను ప్రజలకు చేరవేయడం ఈ సమావేశం ఉద్దేశమని ఆయన అన్నారు. ఐయంపిసిసి సమావేశంలో స్థానిక సెంట్రల్ మీడియా విభాగాలు అనగా ఆల్ ఇండియా రేడియో, NARL, IISER, పాస్‌పోర్ట్ ఆఫీస్, నెహ్రూ యువ కేంద్ర సంగతన్, యూత్ హాస్టల్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, ఇండి యన్ క్యులినరీ ఇన్స్టిట్యూట్ మొదలైనవాటి అధిపతులు మరియు ప్రతినిధులు పాల్గొన్నారు.

## సర్కార్ పాఠశాలలోనే చేర్పించాలి



**బాపట్ల ,జూన్ 18 (ఆంధ్రపత్రిక):** బడి ఈడు విద్యార్థులను సర్కార్ పాఠశాలలోనే చేర్పించాలని బాపట్ల ఎం ఈ ఓ 1.ఏస్ .నిరంజన్ అన్నారు. మంగళవారం బాపట్ల మండలం దరివాద కొత్త పాలెం మున్సిపల్ యుపి స్కూల్ లో నిర్వహించిన నేను బడికి పోతా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న అమ్మకు వందనం, స్టూడెంట్స్ కిట్స్, ఏం డి ఎం, పి ఎం పోషణను అందిస్తున్నట్లు చెప్పారు. నాణ్యమైన విద్యను అందించే అర్హత గల ఉపాధ్యాయులు ప్రభుత్వ బడుల్లో మాత్రమే ఉంటాంన్నారు. పాఠశాల ఉపాధ్యాయుడు యామినేని నాగార్జున రావు రచిం చిన నేను బడికి పోతా పాట యొక్క ప్రతిని ఆవిష్కరించారు.

బడి ఈడు పిల్లలు అందరికీ బడిలో చేర్పించాలంటూ అర్థమయ్యే రీతిలో రచించిన ఈ పాట విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఎంతో ఉపయోగపడుతుందని ఉపాధ్యాయుడు నాగవర్ధన్రావును అభినందించారు. కార్యక్రమంలో సి ఆర్ పి లు : అనిల్, జాన్ వెస్లీ, రవి కిరణ్, నాగరాజు, శ్రీదేవి, ఇందిరా, లలిత, పద్మజ, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠ్య పుస్తకాలు పంపిణీ



**ఆగిరిపల్లి ,జూన్ 18 (ఆంధ్రపత్రిక) :** ఆగిరిపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈరోజు విద్యార్థులకు పుస్తకాలు కిట్టు అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి సర్వేశ్వరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకొన్న విద్యార్థులు ఈరోజు చాలా ఉన్నత స్థితిలో ఉన్నారని ప్రతి ఒక్కరు చక్కగా చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని తెలిపారు. మండల విద్యాధికారి 2 ఆనంద్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదువుకోవాలని, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేయగానే 16,000 మంది టీచర్ పోస్టులు భర్తీకి సంతకం చేశారని, విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ అని, ప్రభుత్వ పాఠశాలలను క్వాలిఫైడ్ టీచర్స్ ఉన్నారని ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగపరుచుకోవాలని తెలిపారు. ప్రధానోపాధ్యాయుని పుష్పలత మాట్లాడుతూ మన హైస్కూల్లో మూడో తరగతి నుండి పదవ తరగతి వరకు, మొత్తం 21 సెక్షన్లు ఉన్నాయని, ఇప్పటివరకు మొత్తం 795 విద్యార్థులు ఉన్నారని, తల్లిదండ్రులు కూడా బాధ్యతగా ఉండి తమ పిల్లలను జాగ్రత్తగా చదివించాలని, ప్రైవేటు స్కూళ్లకు పంపి డబ్బులు వృధా చేసుకోవటమేనని ,గవర్నమెంట్ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం వారు అందించే పుస్తకాలు, బ్యాగులు, డ్రెస్సులు, బూట్లు, మధ్యాహ్న భోజనం పథకాల వల్ల తమ చిన్నారులకు చాలా మేలు చేకూరుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం నాయకులు మల్లవల్లి కోటేశ్వరరావు, పామర్తి నరసింహారావు, శ్రావణ్ కుమార్, మండల జనసేన అధ్యక్షుడు జల సూత్రం పవన్ , మండల బిజెపి అధ్యక్షుడు కొవ్వలి బాబురావు మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## 130కి పైగా ప్రాంతాల్లో అమేజాన్ ఫ్రెష్ కార్యకలాపాలు



amazon fresh

**రాజమండ్రి,జూన్ 18 (ఆంధ్రపత్రిక) :** పండ్లు, కూరగాయలు, చిల్డ్ ఉత్పత్తులు, సౌందర్యం, బేబీ, పర్సనల్ కేర్, పెట్ ఉత్పత్తులు, ఇతర నిత్యావసరాలు వంటి తడి మరియు పొడి కిరాణా సరుకుల యొక్క ఫుల్-బాస్కెట్ కిరాణా సరుకుల సర్వీస్ అమేజాన్ ఫ్రెష్ 130 కి పైగా నగరాలకు విస్తరించినట్లు అమేజాన్ ఇండియా ప్రకటించింది. అమేజాన్ ఫ్రెషన్ ఇన్ డైరెక్టర్ శ్రీకాంత్ శ్రీ రామ్ మాట్లాడుతూ అమేజాన్ ఫ్రెష్ సెల్లర్స్ పండ్లు కూరగాయలను 11,000కి పైగా రైతుల నుండి సేకరిస్తారన్నారు. '4-స్టెప్ నాణ్యతా తనిఖీ' ద్వారా ఉత్పత్తి యొక్క నాణ్యతను నిర్ధారిస్తారన్నారు. అంబాలా, ఔరంగాబాద్, హోషియార్ పూర్, ధార్వాడ్, ఉనా, సూరి వంటి 130 కి పైగా నగరాల్లో ఈ సేవలు అందిస్తున్నట్టు ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు. ఇతరులు తమ వారపు/నెలవారీ బాస్కెట్ ను రూపొందిస్తున్నప్పుడు అమేజాన్ ఫ్రెష్ సెల్లర్స్ బ్యాంక్ భాగస్వాముల నుండి ఉత్తేజభరితమైన డీల్స్ పొందుతారన్నారు. అమేజాన్ ఫ్రెష్ భారతదేశంలో కిరాణా షాపింగ్ ను పునః రూపుదిద్దుతోందన్నారు. భారతదేశంలో 130 పట్టణాల్లో మా కస్టమర్స్ యొక్క ఇంటి ముంగిటకు మేము తాజా ఉత్పత్తి మరియు నిత్యావసరాలు తెస్తాం అన్నారు. కస్టమర్స్ కు సేవలు అందించడానికి విస్తరణ దృష్టి కేంద్రీకరణలు తమ నిబద్ధతను ప్రదర్శిస్తాయనీ, తాజా ఉత్పత్తి నాణ్యతా ఉత్పత్తులపై. మరియు నిత్యావసరాల కోసం ఉత్తమమైన ఆన్ లైన్ షాపింగ్ అనుభవాన్ని వారికి అందిస్తామన్నారు. ఇంకా, కస్టమర్స్ క్యాష్ బాక్, ఆఫర్స్, బ్యాంక్ డిస్కౌంట్స్ నుండి ప్రయోజనాలు పొందవచ్చునని చెప్పారు.

### డా. కొల్లూరి చిన్నాకు మరో అరుదైన గౌరవం..

### పొట్టి శ్రీరాములు, అల్లూరి సీతారామరాజు

## జాతీయ అవార్డుకు ఎంపిక



**పెడన,జూన్ 18 (ఆంధ్రపత్రిక) :** పెడన పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు, అఖిల భారత ఆర్యవైశ్యుల పరిరక్షణ సమితి (ఆప్స్) వ్యవస్థాపకులు కొల్లూరి చారిటబుల్ ట్రస్ట్ (కెసిటి) వ్యవస్థాపకులు డా. కొల్లూరి సత్యనారాయణ (చిన్నా) కు మరో అరుదైన గౌరవం దక్కింది. విశాఖపట్నం కి చెందిన దాసరి నారాయణరావు కల్చరల్ అకాడమీ, విశాఖ రత్న కళాపరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు, అల్లూరి సీతారామరాజు జాతీయ అవార్డులకు నిర్వాహకులు డా కొల్లూరిని ఎంపిక చేశారు. ఈ అవార్డులను గురువారం విశాఖపట్నం జిల్లా పౌర గ్రంథాలయంలో దాసరి నారాయణరావు కల్చరల్ అకాడమీ, విశాఖ రత్న కళాపరిషత్ వారు నిర్వహించనున్న అవార్డుల ప్రధాన కార్యక్రమంలో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం అసువులు బాసిన అమరజీవి పొట్టి శ్రీరాములు, భారతదేశ ప్రజల స్వేచ్ఛ స్వాతంత్రం కొరకు ప్రాణాలర్పించిన మన్యం వీరుడు, విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు జాతీయ అవార్డులను డా. కొల్లూరి చిన్నా అందుకోనున్నారు. ఒకే వేదికపై రెండు ప్రతిష్టాత్మకమైన అవార్డులు డా. కొల్లూరి చిన్నా అందుకోవడం ఎంతో గర్వించదగ్గ విషయం. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ, కృష్ణాజిల్లా ఆర్యవైశ్య సంఘం, పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం, పెడన మండల ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం, శ్రీ వాసవి మహిళా మండలి, శ్రీ వాసవి క్లబ్, వాసవి సేవాదళ్ తదితర స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు డా కొల్లూరి చిన్నా ను అభినందించారు.

# బాపట్లలో నేడు గవర్నర్ పర్యటన



**బాపట్ల జూన్ 18 (ఆంధ్రపత్రిక) :** ఏపీ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ బాపట్ల జిల్లా పర్యటనను జయప్రదం చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ తెలిపారు. గవర్నర్ పర్యటనపై జిల్లా అధికారులతో మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో ఆయన సమీక్ష నిర్వహించారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం 56వ స్నాతకోత్సవంలో రాష్ట్ర గవర్నర్ పాల్గొంటారని జిల్లా సంయుక్త కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర గవర్నర్ జిల్లాలోకి ప్రవేశించినప్పటి నుంచి తిరిగి వెళ్లే వరకు అధికారులంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. పటిష్టమైన భద్రత కల్పించాలని ఆయన సూచించారు. గవర్నర్ పర్యటనలో ఎలాంటి సమస్యలు ఉత్పన్నం గాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలన్నారు. అత్యవసరమైన వైద్య సేవలకు వైద్య సిబ్బందిని సిద్దంగా ఉంచాలన్నారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా సంబంధిత అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. గవర్నర్ పర్యటనలో కాన్వాయ్ వాహనాలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో జరిగే కార్యక్ర మాలకు ఎలాంటి విఘాతం ఏర్పడకుండా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. ఈ సమావేశం లో జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, బాపట్ల ఆర్డిఓ జి.రవీందర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విధ్వంసం నుండి రాష్ట్ర అభివృద్ధిలో సువర్ణ అధ్యయనం లిఖిస్తాం

### శాసనసభ్యులు,రెవెన్యూ, రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ మంత్రి అనగాని సత్యప్రసాద్



**రేపల్లె, జూన్ 18 ( ఆంధ్రపత్రిక ):** రాష్ట్రంలో సైకో జగన్ సృష్టించిన విధ్వంసం నుండి నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో రాష్ట్ర అభివృద్ధికి పలు కార్యక్రమాలు నిర్వహించి అభివృద్ధిలో సువర్ణ అధ్యయనం లిఖిస్తామని తెలిపారు. 2024 ఎన్నికల్లో రేపల్లె నియోజకవర్గ ప్రజలు అఖండ మెజారిటీతో గెలిపించినందుకు శాసనసభ్యులు,రెవెన్యూ, రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ మంత్రి అనగాని సత్యప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం రేపల్లె పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 సంవత్సర ఎన్నికలలో తెదేపా 23 స్థానాలు గెలుచుకున్నప్పటికీ నియోజకవర్గ ప్రజలు అప్పుడు కూడా నమ్మకంతో మంచి మెజారిటీతో గెలిపించారని, ఇప్పుడు కూడా ప్రజలు నా వెంటే ఉన్నారని, ఈ ప్రాంత అభివృద్ధి కోసం ప్రజా శ్రేయస్సు కోసం కృషి చేస్తానన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో నమ్మకంతో రెవెన్యూ, రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ కీలక మంత్రి పదవిని గురుతర బాధ్యత భుజస్కంధాలపై మోపారని, రాష్ట్రంలో ఎన్నో ఆదాయ సంస్కరణలు జరిగాయని, రాష్ట్ర విభజనతో ఆదాయ వనరులు తగ్గాయని, అయినప్పటికీ 2019 సంవత్సరము నుండి ఇప్పటి వరకు పరిపాలన చేసిన జగన్ రెడ్డి ఆయన అనునాయుల ఆర్థిక నేరాలకు చేసారనే ఆరోపణలు ఉన్నాయని వాటిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. భూముల రీ సర్వే వలన పేదలు నష్టపోయారని వారికి తగిన న్యాయం చేసి మెరుగైన పాలన అందిస్తామని తెలిపారు. పరిపాలనాదక్షుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్ర రాజధాని నిర్మాణంతో పాటు రాష్ట్ర అభివృద్ధికి పలు కార్యక్రమాలు నిర్వహించి సువర్ణ అధ్యయనం లిఖిస్తామని తెలిపారు. సైకో జగన్ పరిపాలన కాలంలో భీమిలి పర్యాటక ప్రాంతాన్ని కొల్లగొట్టి, ప్రకృతి వనరులను ఋషికొండను విధ్వంసం చేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి, సైకో జగన్ కు విలాసవంతమైన భవనాలపై ఉన్న పిచ్చితో ఉన్మాద ప్రవృత్తితో ఋషికొండను సైతం కొల్లగొట్టి వందల కోట్ల ప్రజాధనం దుర్వినియోగం చేసి విలాసవంతమైన భవన సముదాయాన్ని నిర్మించి, అది ప్రభుత్వ అత్యున్నత అధికారులకు సాకులుపై ఈ ప్రభుత్వం పూర్తి విచారణ చేసి జగన్ పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

అగ్రిగోల్డ్ చెందిన స్థలము మాజీ మంత్రి జోగి రమేష్ వారి కుటుంబం అక్రమంగా ఆక్రమించుకునేందుకు సహకరించిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఈ నూతన ప్రభుత్వం వారి ఉపేక్షిం చమని తెలిపారు. నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, నరేంద్ర మోడీ కలయికతో రాష్ట్రాన్ని భారతదేశంలోని అగ్రస్థాన ంలో నిలుపుతామని, జగన్ కేసుల కోసమే కేంద్రం దగ్గరికి వెళ్లా రని, రాష్ట్రవృద్ధి సంక్షేమం కోసం జగన్ ఏమి చేయలేదని ఎద్దేవా చేశారు.

కేంద్ర ప్రభుత్వ అండతో రాష్ట్ర రాజధాని నిర్మించుకొని, సాధ్యమైనంత త్వరలో పోల వర ప్రాజెక్టును పూర్తి చేసుకుని, రాష్ట్రాన్ని విధ్వంసం నుండి పునఃనిర్మాణ దిశగా రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా కృషి చేస్తామని తెలిపారు.

# నేను బడికి పోతా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**బాపట్ల జూన్ 18 (ఆంధ్రపత్రిక) :** బాపట్ల జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలు పెంచేందుకు ప్రభుత్వం చేపట్టిన నేను బడికి పోతా కార్యక్రమం విజయవంతం చేయాలని బాపట్ల జిల్లా విద్యాశాఖ అధికారి పి నారాయణ, ఎం వి,అదనపు ప్రాజెక్టు సమన్వయకర్త సమగ్ర శిక్ష సుధాకర్ లు అన్నారు. మంగళవారం స్థానిక జిల్లా సమగ్ర శిక్ష కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రవేశాలలో పెంచేందుకు నేను బడికి పోతా కార్యక్రమాన్ని నిర్వహించాలని రాష్ట్ర సమగ్ర శిక్ష ఆదేశాలు జారీ చేసిందన్నారు. జూన్13 నుంచి జూలై 12 వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు మార్గదర్శకాలు విడుదల అయ్యాయని తెలిపారు. ఆరు నుంచి 14 ఏళ్ల వయసు గల పిల్లలందరూ పాఠశాలల్లో ఉండేలా చూడాలన్నారు. ఇందుకు జిల్లా, మండల, గ్రామ స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. ఇంటింటికి ప్రచారం చేయాలని చెప్పారు.

బాపట్ల జిల్లాలోని ఎంఈఓ 1, ఎంఈఓ 2 తప్పనిసరిగా ఎంపీడీవోలను సమన్వయం చేసుకొని ఏప్రిల్ నెల నుంచి జూన్ వరకు సీఆర్పీలు ,వెల్ఫేర్ అసిస్టెంట్లు పి టి ఐ లు ద్వారా గుర్తించిన ఐదు ఏళ్ళు నిండిన 1633 , పాఠశాల స్థాయిలో గుర్తించిన 63 మంది బడి బయట పిల్లలను, కొత్తగా గుర్తించిన వారిని కూడా పాఠశాలల్లో 100 శాతం చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ప్రక్రియలో సీఆర్పీలు, పి టి ఐ లు ఎటువంటి అలసత్వం వహించకుండా నేను బడికి పోతా సర్వేను పూర్తి చేసి బడి బయట పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలని కోరారు.ఈ సమావేశంలో డిడి గిరిజన సంక్షేమ శాఖ జిల్లా అధికారి ధూర్జటి సాంఘిక సంక్షేమ శాఖా అధికారి జే. రాజా దే బోరా , డీ ఐ ఉర్దూ నజ్మా ఖాతున్, ఏ ఎల్ ఎస్ సీ సమన్వయకర్త వి సత్యసాగర్ పాల్గొన్నారు .

# కాలేజ్ గర్ల్స్ హాస్టల్ ను మైలవరంలో కొనసాగించాలి



**మైలవరం, జూన్ 18: (ఆంధ్రపత్రిక):** మైలవరం గర్ల్స్ హాస్టల్ ను ఇక్కడే కొనసాగించాలని కోరుతూ స్థానిక ఎమ్మార్వోకి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం వినతి పత్రం ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ఎం చరణ్ మండల ఉపాధ్యక్షులు పి సాయి మాట్లాడుతూమైలవరం మండలం మైలవరం గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా 2009-10 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ నుంచి డిగ్రీ స్థాయి విద్యార్థులు చదువుకోవడానికి మైలవరం నియోజకవర్గ కేంద్రంలో గర్ల్స్ హాస్టల్ కొనసాగుతూ ఉందనీ, కానీ ఈ విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే హాస్టల్ ను గొల్లపూడి ప్రాంతంలో మార్చేందుకు కలెక్టర్ ఆర్డర్ ఇచ్చారు అని చెప్పి, హాస్టల్ వార్డెన్ హాస్టల్ మార్చుటకు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారన్నారు. దీనిపై అనేకమార్లు వార్డెన్ తో మాట్లాడే ప్రయత్నం చేసిన మాకు అందుబాటులో లేరు. ఈ వారం రోజుల కాలంలో మైలవరం ప్రాంతం విద్యార్థులకు కానీ ఎవరికి ఎటువంటి సమాచారం లేకుండా హాస్టల్ మార్చడం సరి అయిన విధానం కాదు. విద్యార్థులకు చదువులు దూరం చేయడమే అవుతుంది. పేద మధ్యతరగతి విద్యార్థులకు ఉన్నత చదువు చదువుకునేందుకు హాస్టల్ చాలా ఉపయోగకరంగా ఉంది. మైలవరం నియోజకవర్గ కేంద్రం లో రెండు డిగ్రీ కాలేజీలు ఒక బీటెక్ కాలేజీ మూడు ఇంటర్ కళాశాలలు ఉన్నాయి.

వీటితోపాటు మనకు సమీపంలో మరో ఇంజనీరింగ్ కళాశాల కూడా వుంది. వీటిని దృష్టిలో ఉంచుకొని కళాశాల హాస్టల్ ను మైలవరం కేంద్రంలో కొనసాగించాలని స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఎఫ్ఐ) డిమాండ్ చేస్తుంది. లేని పక్షంలో విద్యార్థులతో కలిసి ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరిస్తుంది. భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) మైలవరం మండల కమిటీ కార్యదర్శి ఎం చరణ్, మండల ఉపాధ్యక్షులు పి సాయి, బి దీపక్, డి అవినాష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 130 నగరాలకు అమెజాన్ ఫ్రెష్ విస్తరణ ఇంటి ముంగిటకు కిరాణా సౌకర్యం

**తిరుపతి, జూన్ 18: (ఆంధ్రపత్రిక):** ఫుల్ బాస్కెట్ కిరాణా సరుకుల సర్వీస్ అమెజాన్ ఫ్రెష్ 130 నగరాలకు విస్తరించినట్లు సంస్థ ప్రతినిధులు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. అమెజాన్ ఇండియా, అమెజాన్ ఫ్రెష్ సెల్లర్స్... 11 వేలకు పైగా పండ్లు, కూరగాయల రకాలను రైతుల నుంచి సేకరిస్తారన్నారు. '4-స్టెప్ నాణ్యతా తనిఖీ' ద్వారా ఉత్పత్తి నాణ్యతను నిర్ధారిస్తారన్నారు. అంబాలా, ఔరంగాబాద్, హోషియార్ పూర్, ధార్వాడ్, ఉనా, సూరి వంటి 130 నగరా ల్లో వినియోగదారులకు ఇంటి ముంగిటకే తీసుకురావడంతో సమయం ఆదా కావడంతో వారు ఆనందిస్తారన్నారు. తమ



వారపు/నెలవారీ బాస్కెట్లు రూపొందిస్తున్నపుడు అమెజాన్ ఫ్రెష్ సెల్లర్స్, బ్యాంక్ భాగస్వాముల నుంచి ఉత్తేజభరితం పొందుతారన్నారు. భారతదేశంలో కిరాణా షాపింగ్ అమెజాన్ ఫ్రెష్ పునఃరూపుదిద్దుతోందని డైరెక్టర్ శ్రీకాంత్ శ్రీరామ్ చెప్పారు. క్యాష్ బాక్ ఆఫర్స్, బ్యాంక్ డిస్కౌంట్స్ నుంచి కస్టమర్స్ ప్రయోజనాలు పొందవచ్చు న్నారు. అమెజాన్ ఫ్రెష్ కిరాణా సరుకుల కోసం amazon.in పై ప్రత్యేకమైన యాప్-ఇన్-యాప్ తో సులభమైన షాపింగ్ అనుభవాన్ని, తరచుగా షాపింగ్ చేసిన వస్తువులు చెక్ అవుట్ సమయంలో మర్చిపోకుండా వ్యక్తిగత విడ్ గెట్స్, బై గైన్ ఆప్షన్, రిమైండర్స్ వంటి సౌకర్యవంతమైన ఫీచర్స్ అందిస్తుందన్నారు. ప్రతి నెల ఒకటి నుంచి ఏడు వరకు సూపర్ వేల్యూ డేస్ తో కస్టమర్స్ తమ నెలవారీ బాస్కెట్ ను రూపొందిం చుకోవచ్చున్నారు.

# చేసిన తప్పులను విస్మరించి ఇ వి యం లపై పడకండి

### - జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి

**గుంటూరు ,జూన్ 18 (ఆంధ్రపత్రిక) :** గత ఐదు సంవత్సరాల కాలంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి చేసిన 100కు పైగా తప్పులను విస్మరించి ఎన్నికల ఓటమిలో ఇ.వి.యం ల పాత్ర ఉందని అనుమా నం వ్యక్తం చేయటం ఆశ్చర్యకరంగా ఉందని జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.



ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలలో పేపర్ బ్యాలెట్ లను ఉపయోగిస్తున్నారని, మనదేశంలో కూడా ఇ వి యం లను వినియోగించటం ఆపి, పేపర్ బ్యాలెట్ లను వినియోగిస్తే, ప్రజాస్వామ్యం వికసిస్తుం దని ఎన్నికల ఓటమి తర్వాత వైయస్.జగన్ మోహన్ రెడ్డి పేర్కొన టం విడ్డూరంగా ఉందన్నారు. సుపరిపాలన, అభివృద్ధి, ఉపాధి కల్పన లాంటి సమస్యలను పక్కనపెట్టి 2.70 లక్షల కోట్లు నగదు బదిలీ చేయడం ద్వారా ఎన్నికలలో విజయం సాధిస్తామనే నమ్మకా న్ని ఆంధ్రప్రదేశ్ ఓటర్లు వమ్ము చేసి దేశంలోని ప్రధాన రాజకీయ పార్టీలకు గుణపాఠం నేర్పినారన్నారు. 100 కోట్లకు పైగా ఓటర్లు ఉన్న భారతదేశంలో ఈ వి యంలు పారదర్శక ఎన్నికలకు అవకా శం ఇస్తుందని, అతి తక్కువ ఖర్చుతో ఎన్నికల నిర్వహణ జరుగు తుందని, పోలింగ్ బూత్ ఆక్రమణ, రిగ్గింగులకు ఆస్కారం లేకుండా ఎన్నికల ఫలితాలు త్వరగా అందించడానికి తోడ్పడే ఇ వి యం లను తిరస్కరించాలని వైయస్ జగన్మోహన్ రెడ్డి కోరటం సహేతుకం కాదన్నారు. గత 25 సంవత్సరాల నుండి ఓడిపోయిన రాజకీయ పార్టీల అభ్యర్థులు తమ తప్పులను సరి చేసుకోకుండా ఇ వి యం ల ట్యాపరింగ్ వలన ఎన్నికలలో ఓడిపోయామని ఓటర్లలో నమ్మ కాన్ని కలిగిస్తునాయన్నారు. 1977లో మొదటిసారిగా భారత ప్రభు త్వ సంస్థ అయిన ఎలక్ట్రానిక్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఇ వి యం ను రూపొందించిందని, 1989లో పార్లమెంట్1951 ప్రాతినిధ్య చట్టానికి సవరణ తేవడం ద్వారా భారతదేశ ఎన్నికలలో ఈ వి యం ల వాడకానికి మార్గం సుగమ మైందన్నారు. సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా ఇ వి యం అనుసంధానంగా ఓటర్ వెరిఫైబుల్ పేపర్ ఆడిట్ ట్రైల్ ను (వి వి ప్యాట్) చేయటం వలన ఓటర్ కు, రాజకీయ పార్టీలకు, అభ్యర్థులకు ఇ వి యం లపై నమ్మకం, విశ్వా సం పెరిగిందన్నారు. వి వి ప్యాట్ ద్వారా ఓటరు వేసిన గుర్తు స్క్రీన్ పై ఏడు సెకండ్లు కనపడి స్లిప్ గా వివి ప్యాంట్ బాక్స్ లో భద్రంగా ఉంటుందన్నారు. 2004 నుండి దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో లోక్ సభ, శాసనసభ ఎన్నికలలో వివి ప్యాట్ లలో అనుసంధానం చేసిన ఇ వి యం లతో ఎన్నికలు జరుగుతున్నాయని వల్లం రెడ్డి లక్ష్మణరెడ్డి తెలిపారు. ఇంటర్నెట్, ఎలక్ట్రిసిటీ తో సంబంధం లేకుం డా కేవలం బ్యాటరీతో అమలవుతున్న ఇ వి యం లను ట్యాపరింగ్ చేయటం సాధ్యం కాదని లక్ష్మణ రెడ్డి పేర్కొన్నారు. జన చైతన్య వేదిక అధ్యక్షులుగా వల్లం రెడ్డి లక్ష్మణ రెడ్డి సుప్రీంకోర్టులో ఇ వి యం లపై ప్రజా ప్రయోజన వ్యాజ్యం వేసిన సందర్భంలో సుప్రీంకోర్టు తమ తీర్పుతో అన్ని ఇ వి యంలకు వివి ప్యాట్లను అనుసంధానం చేయ మని ఆదేశాలు ఇచ్చిందని భారతీయ ఎన్నికల సంఘం ఆ ఆదేశా లను దేశవ్యాప్తంగా ఎన్నికలలో అమలు చేయడం ద్వారా, ఎన్నికల లో నమ్మకాన్ని, విశ్వాసాన్ని, పారదర్శకతను చూపిందని ఇప్పటికైనా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆత్మ పరిశీలన చేసుకుని తాము చేసిన తప్పులను సరిదిద్దుకోవాలని కోరారు. రాజకీయ పార్టీ మనుగడ పార్టీ సభ్యత్వం, కమిటీల ఏర్పా ట్లు ,నిరంతర సమీక్షలు ప్రజా-సమస్యలపై అవగాహన అవసరం అని ఇలాంటి ఏవి లేని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మనుగడ సాధ్యం కాదన్నారు.

# విద్యార్థులకు 'స్టూడెంట్స్ కిట్స్' పంపిణీ చేసిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్



**మైలవరం, (ఇబ్రహీంపట్నం), జూన్ 18: (ఆంధ్రపత్రిక):** ఇబ్రహీంపట్నం మండలం మూలపాడు గ్రామంలోని హైస్కూలు విద్యార్థులకు మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు స్టూడెంట్ కిట్స్ ను మంగళవారం అందజేశారు.విద్యాశాఖ అందజేస్తున్న కిట్లలో అన్ని సబ్జెక్టులకు సంబంధించిన పాఠ్యపుస్తకాలతోపాటు, టోఫెల్ వర్కుబుక్, ఫ్యూచర్ స్కిల్స్ సబ్జెక్ట్ పుస్తకంతో పాటు 3 జతల యూనిఫాం క్లాత్, స్కూల్ బ్యాగ్, బెల్ట్, ఆక్స్ఫర్డ్ నిఘంటువు ఉంటుంది. 6 నుంచి 10 తరగతులకు నోట్బుక్స్ అందజేశారు. పదోతరగతి సోషల్ స్టడీస్ పుస్తకాలను సి.బి.ఎస్.ఈ బోధనా విధానంలో జాగ్రఫీ, ఎకనామిక్స్, చరిత్ర, డెమోక్రటిక్ పాలిటిక్స్ సబ్జెక్టులుగా ఎన్.సి.ఈ.ఆర్.టి సిలబస్ను ముద్రించి అందజేశారు. ఫిజికల్ సైన్స్ పుస్తకాలను ఆర్ట్ పేపర్పై ముద్రించారు.

ఈ తరహా ముద్రణ చేపట్ట డం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఈ విద్యా సంవత్సరం నుంచి 8వ తరగతి విద్యార్థులకు ఎన్డీఏ మహాకూటమి ప్రభుత్వం 'ఫ్యూచర్ స్కిల్స్' కోర్సును అందుబాటులోకి తెచ్చిందని విద్యార్థులు దీన్ని సద్వినియోగం చేసుకుని అత్యుత్తమ ఫలితాలు సాధించాలని ఎమ్మెల్యే కృష్ణప్రసాదు ఆకాంక్షించారు. హైస్కూలు ఉపాధ్యాయులు, స్థానిక టీడీపీ నాయకులు, ఎన్డీఏ మహాకూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# నవ్యాంధ్ర రాజధాని అమరావతిని సాంస్కృతిక ప్రాంతంగా తీర్చిదిద్దాలి



**బాపట్ల ,జూన్ 18 (ఆంధ్రపత్రిక) :** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని సాంస్కృతిక ప్రాంతంగా తీర్చిదిద్దాలి అని ఆల్ ఇండియా ఘంటసాల చైతన్య వేదిక జాతీయ అధ్యక్షులు కోట. వెంకటేశ్వర రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో ఆగిన అమరావతి రాజధాని పునర్నిర్మాణ పనులతో పాటు సాంస్కృతిక ప్రాంతంగా తీర్చిదిద్దాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఎంతో చారిత్రక నేపథ్యం ఉన్న ఈ ప్రాంతం కళలకు సైతం అధిక ప్రాధాన్యత కలిగి ఉందని చరిత్ర చెబుతుందన్నారు. రాజధాని అమరావతిలో 25 అడుగుల ఘంటసాల విగ్రహాన్ని ఏర్పాటు చేసి, కళాక్షేత్రాన్ని నిర్మించాలని పేర్కొన్నారు. అలాగే కృష్ణానదికి ఒక వైపు అనువైన ప్రదేశంలో ట్యాంక్ బండ్ నిర్మాణం చేసి దానిపై ప్రసిద్ధ కవులు, కళాకారులు, సాహి తీవేత్తలు, దిగ్గజాల, స్మారక విగ్రహాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని సూచించారు. తెలుగు భాష సాహిత్యం జీవన విధానాలను భవిష్యత్తు తరాలకు అందించాల్సిన అవశ్యకత ఉందన్నారు. ఈ నేపథ్యంలో ఆలిండియా ఘంటసాల చైతన్య వేదిక ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో ప్రచార కార్యక్రమాలు 21 నుంచి ప్రారంభిస్తున్నామన్నారు. సంబం ధిత నాయకులను అధికారులను కలిసి వినతి పత్రాలు అందించే కార్యక్రమం జరుగుతుందని వెల్లడి చేశారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలి

**బాపట్ల జూన్ 18 (ఆంధ్రపత్రిక) :** ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని బాపట్ల మండలం వెదుళ్ళపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాటశాల ప్రధానోపాధ్యాయులు ముజిబూర్ రెహమాన్ అన్నారు.మీ పిల్లల ఉన్నత భవిష్యత్తుకు మా ఉపాధ్యాయుల బాధ్యత తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించడం వలన వారికి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే పూర్తి బాధ్యత తమ ఉపాధ్యాయులదే అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన సుశిక్షితులైన ఉపాధ్యాయులచే ఉన్నతమైన విలువలతో కూడిన విద్యను అందిస్తూ ఆహ్లాదకరమైన వాతావరణంలో పాఠశాలలు నడుస్తున్నాయని పేర్కొన్నారు. తమ పాఠశాలలో విద్యార్థుల కోసం ఎన్నో సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. అనుభవజ్ఞులు అంకిత భావం కలిగిన ఉపాధ్యాయులు. ఇంగ్లీష మీడియంలో విద్యాబోధన. ఆహ్లాదకరమైన ఆకర్షనీయమైన అన్ని వసతులతో కూడిన తరగతి గదులు. వ్యక్తిగత పర్యవేక్షణ, ఒత్తిడి లేని విద్య. అందిస్తున్నట్లు చెప్పారు. అలాగే ప్రతి విద్యార్థికి ప్రభుత్వం ద్వారా అమ్మఒడి 15000 రూపాయలు వస్తుందన్నారు. విద్యా కానుక ద్వారా ఉచితంగా యూనిఫామ్ మూడు జతలు బ్యాగు బెల్టు,సాక్సులు, షూస్, పాఠ్యపుస్తకాలు అందిస్తామన్నారు. ఆరోగ్యకైన రుచికరమైన మధ్యాహ్న భోజనం. డిజిటల్ కంప్యూటర్ తరగతులు. పరిశుభ్రమైన ఆధునిక వసతులతో బాల బాలికలకు ప్రత్యేకముగా టాయిలెట్లు. అన్నిటికీ మించి క్రమశిక్షణగా విద్యార్థులకు బోధన చేయటం తమ పాఠశాలలో నిర్వహిస్తున్నామని చెప్పారు. అడ్మిషన్లు జరుగుచున్నవి పూర్తి వివరాల కోసం క్రింది నెంబర్ కు సంప్రదించాలని కోరారు. 9866162833

# 24న ఐటిఐ కౌన్సిలింగ్

**బాపట్ల జూన్ 18 (ఆంధ్రపత్రిక) :** బాపట్ల జిల్లా పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఐటిఐ కళాశాల నందు 2024 25 26 విద్యా సంవత్సరం ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకున్న అర్హులైన అభ్యర్థులకు ఎన్. సుధాకర్ బాబు జిల్లా కన్వీనర్ ప్రిన్సిపాల్ ప్రభుత్వ ఐటిఐ నిజాంపట్నం తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అడ్మిషన్ కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. కౌన్సిలింగ్ హాజరయ్యే విద్యార్థులు వారి ఆన్లైన్ రిజిస్ట్రేషన్ కార్డులు వెరిఫికేషన్ కాపీ, అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్స్ , రెండు సెట్లు జిరాక్సు కలర్ పాస్పోర్ట్ సైజు ఫోటోలు రెండు తీసుకొని 24వ తేదీన జరుగు కౌన్సిలింగ్ లో వారికి కేటాయించిన మెరిట్ ర్యాంక్ ప్రకారం ప్రభుత్వ ఐటిఐ కళాశాల నిజాంపట్నం నందు జరుగు కౌన్సిలింగ్ కు తప్పకుండా హాజరుకావాలన్నారు. దరఖాస్తు చేసుకున్న అర్హులైన అభ్యర్థులు కౌన్సిలింగ్ తేదీ, సమయాలను వారి నంబర్లకు ఎస్ఎంఎస్ ద్వారా తెలియజేస్తామన్నారు. కావున అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాల కొరకు ఈ కింది నెంబర్ కు సంప్రదించాలన్నారు. .9849479524.లేదా ఆఫీసు వేళల్లో సంప్రదించాలని చెప్పారు.

# దివ్యాంగుల పెన్షన్ పెంపు పై హర్షం



**పొన్నూరు, జూన్ 18 (ఆంధ్రపత్రిక):** ఎన్డీయే కూటమి ఎన్నికల హామీల్లో భాగంగా దివ్యాంగుల పెన్షన్ను 3, 000 నుండి 6 వేలకు పెంచటానికి హర్షిస్తూ వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేక కార్యక్రమం మంగళవారం జరిగింది. స్థానిక నేతాజీ నగర్ నాగేంద్ర స్వామి పుట్ట వద్ద ఏర్పాటుచేసిన ఉమ్మడి కూటమి పార్టీల నాయకుల చిత్రపటాలకు లబ్ధిదారులు పాలాభిషేకం నిర్వహించారు. వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షురాలు కొల్లి మాధవి అధ్యక్షతన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, వీహెచ్పీఎస్ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ, గుంటూరు ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్ ,పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న తెదేపా సీనియర్ నాయకులు మాదాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటిసారిగా పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టిన మహా నాయకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని ఆయన పేర్కొన్నారు. దాన్ని నారా చంద్రబాబు నాయుడు మరింత పెంచుతూ వారి వారిని ఆదుకున్నారన్నారు.ఈ సందర్భంగా వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ కొల్లి మాధవి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీల లో భాగంగా 3000 గా ఉన్న వికలాంగుల పెన్షన్ను 6000 రూపాయలు పెంచడం ద్వారా దివ్యాంగులను ఆదుకున్న ఏకైక నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అని ఆమె పేర్కొన్నారు. వికలాంగులు జీవితాంతం వారి రుణాన్ని మర్చిపోరని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి పొన్నూరు నియోజకవర్గ కన్వీనర్ చిట్టినేని సుబ్బారావు మహిళా అధ్యక్షురాలు కే వెంకటరమణ జనసేన నాయకులు జిల్లా సెక్రెటరీ దేశం శెట్టి సూర్య టిడిపి నాయకులు గొట్టిపాటి లక్ష్మణ్ మామిడి నాగరాజు చిలకా విజయ్ సిపిఐ ఎంఎల్ నాయకుడు కోగంటి రామకృష్ణ విహెచ్పిఎస్ చేబ్రోలు మహిళా అధ్యక్షురాలు నవమణి బాలరాజు బషీద్ బాబా అంకమ్మరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం 56వ వార్షిక స్నాతకోత్సవం



**బాపట్ల జూన్ 18 (ఆంధ్రపత్రిక) :** ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవి ద్యాలయం 56వ వార్షిక స్నాతకోత్స వం బుధవారం నిర్వహించ నున్నట్లు బాపట్ల అగ్రికల్చర్ కాలేజ్ అసోసియే ట్ డీన్ డాక్టర్. అర్. శారదా జయ లక్ష్మి తెలిపారు. స్థానిక కళాశాలలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం లో ఆమె మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్, విశ్వవిద్యాలయ చాన్సలర్ ఎస్ అబ్దుల్ నజీర్ స్నాతకోత్సవం కార్యక్రమాలను నిర్వహి స్తారు. కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా కార్యదర్శి డి ఏ ఆర్ ఈ, డైరెక్టర్ జనరల్ ఐ సి ఏ ఆర్ డాక్టర్ హిమాన్షు పాటక్ పాల్గొంటారు అన్నారు.

ఈ స్నాతక ఉత్సవంలో 895 విద్యార్థులు, 138 పోస్ట్ గ్రాడ్యుయేట్ లు, 57 మంది పిహెచ్డి విద్యార్థులకు డిగ్రీ సర్టిఫికెట్లు అందుకుం టారు అన్నారు. పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రాం లో 17 బంగారు పథకాలు, అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రాం లో నాలుగు బంగారు పథకాలు, అత్యధిక ఓ జిపిఏ పొందిన విద్యార్థులకు ఒక పుస్తక బహుమతిని అందజేస్తా మన్నారు. అలాగే యూని వర్సిటీ బోధన పరిశోధన విస్తరణలో పనిచేస్తున్న అధ్యాపకులకు 10 అవార్డులను అందజేస్తారు. ఈ కార్యక్రమంలో ఆయా విభాగాల అధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ప్రతి ఏటా ఐదు లక్షల ఉద్యోగాలు ఐదు సంవత్సరాల్లో

# 25 లక్షల ఉద్యోగాలు ఇస్తాం

## ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత రానివ్వం

## 21వ డివిజన్లో విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగుల పంపిణీలో గద్దె రామమోహన్



**విజయవాడ , జూన్ 18, (ఆంధ్రపత్రిక):** ప్రభుత్వ పాఠశాల్లో ఉపాధ్యాయుల కొరత రాకుండా ప్రతి ఏటా కొత్త ఉపాధ్యాయుల నియామాకాలు చేస్తామని, అలాగే నిరుద్యోగ కొరత తగ్గించేందుకు ప్రభుత్వ, ప్రవేటు సంస్థల్లో ప్రతి ఏటా 5 లక్షల చొప్పున ఐదు సంవత్సరాల్లో 25 లక్షల ఉద్యోగాలను తమ ప్రభుత్వం భర్తీ చేస్తుందని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. మంగళవారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 21వ డివిజన్లోని అమరజీవి పొట్టి శ్రీరాములు మున్సిపల్ హైస్కూల్ ఆవరణలో విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులు పంపిణీ కార్యక్రమం జరిగింది. తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ హాజరై విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ చంద్రబాబునాయుడు మొదటి నుంచి విద్యకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని, టీడీపీ హాయంలోనే ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించారని చెప్పారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ విద్యావంతులు కావాలన్నదే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని అన్నారు. చంద్రబాబు నాయుడు 1995 సంవత్సరం ముఖ్యమంత్రిగా ఉన్నపటి నుంచే విద్యకు అధిక ప్రాధాన్యత ఇచ్చి ప్రతి ఒక్క రూ చదువు కోవాలని చెప్పారు. పిల్లలను చదివించకపోతే నేరంగా భావిస్తామని చెప్పి తల్లిదండ్రులపై ఒత్తిడి తెచ్చారని చెప్పారు. చదువును ప్రోత్సహించడానికి మధ్యాహ్న భోజనంతో పాటుగా భవనాల నిర్మాణానికి సైతం చంద్రబాబు నాయుడు అధిక ప్రాధాన్యత ఇచ్చి పూర్తి చేయించారన్నారు. 2024లో ముఖ్యమంత్రి అయిన తర్వాత మొదటి సంతకం మెగా డీఎస్సీ భర్తీపైనే చంద్రబాబునాయుడు చేశారని చెప్పారు. మెగా డీఎస్సీ వల్ల పాఠశాలల్లో ఉపాధ్యా యుల కొరత లేకుండా నైపుణ్యం ఉన్న ఉపాధ్యాయులు పాఠశాల్లో బోధన చేస్తారన్నారు. ఎటువంటి అవకతవకలకు అస్కారం లేకుండా పూర్తి స్థాయి పారదర్శకతతో భర్తీ చేస్తారన్నారు. ప్రతి సంవత్సరం ఐదు లక్షల ఉద్యోగాలు ఇస్తానని చంద్రబాబు నాయుడు ప్రకటించారని, అంటే ఐదు సంవత్సరాల్లో 25 లక్షల ఉద్యోగాలు ఇస్తారని చెప్పారు. ఉద్యోగం వచ్చిన తర్వాత కుటుంబం పరిస్తితి మారుతుందని, కుటుంబ పరిస్తితి మారితే సమాజం తద్వారా జిల్లా, రాష్ట్ర పరిస్థితి మారుతుందని చెప్పారు. విద్యార్థు లు కూడా చక్కగా చదువుకుని వారు మంచి పేరు తెచ్చుకోవడమే కాకుండా తల్లిదండ్రులకు, పాఠశా లకు మంచి పేరు తేవాలని అన్నారు. జాతీయ స్థాయి పరీక్షల్లో ప్రతిభ చూపే విధంగా విద్యార్థులు చదువుకోవాలని చెప్పారు. ఎంఈవో విజయరామారావు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సదుపా యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని నగరానికి, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావా లన్నారు. కార్పోరేటర్ ముమ్మనేని ప్రసాద్, ప్రధానోపాధ్యాయుడు ఎస్. రమేష్, గొరిపర్తి నామేశ్వరరావు, వేములపల్లి రంగారావు, చందన సురేష్, పెరుమాళ్ళ గురునాథం, ధమ్మాలపాటి రంగారావు, కొవ్వూరి కిరణ్, కేశనం భవన్నారాయణ, రాజు, బుజ్జమ్మ, రాజమహంతి రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం ప్రోగ్రామ్స్ కోఆర్డినేటర్ గౌతమ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మైలవరపు వీరబాబు



**విజయవాడ పశ్చిమ, జూన్ 18, (ఆంధ్రపత్రిక):** ముఖ్యమంత్రి ప్రోగ్రాం కోఆర్డినేటర్ గంటా గౌతమ్ ను మంగళవారం తెలుగుదేశం నాయకులు మైలవరపు వీరబాబు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వీరబాబు మాట్లాడుతూ తెలుగుదేశం అధినేత చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం పట్ల రాష్ట్ర ప్రజానీకం ఎంతో సంతోషంగా ఉన్నారని చెప్పారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం మళ్ళీ అభివృద్ధి సాధించగలదన్న నమ్మకం రాష్ట్ర ప్రజలలో కనబడుతోందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పట్నాల రాము, మైలవరపు వీరబాబు ఫ్రెండ్ సర్కిల్ వారు పాల్గొన్నారు.

## 130కి పైగా ప్రాంతాల్లో అమేజాన్ ఫ్రెష్ కార్యకలాపాలు



**అమలాపురం,జూన్ 18, (ఆంధ్రపత్రిక):** పండ్లు, కూర గాయలు, చిల్డ్ ఉత్పత్తులు, సౌందర్యం, బేబీ, పర్సనల్ కేర్, పెట్ ఉత్పత్తులు, ఇతర నిత్యావసరాలు వంటి తడి మరి యు పొడి కిరాణా సరుకుల యొక్క ఫుల్-బాస్కెట్ కిరాణా సరుకుల సర్వీస్ అమేజాన్ ఫ్రెష్ 130 కి పైగా నగరాల కు విస్తరించినట్లు అమేజాన్ ఇండియా ప్రకటించింది. అమేజాన్ ఫ్రెషన్ ఇన్ డైరెక్టర్ శ్రీకాంత్ శ్రీ రామ్ మాట్లాడుతూ అమేజాన్ ఫ్రెష్ సెల్లర్స్ పండ్లు కూరగా యలను 11,000కి పైగా రైతుల నుండి సేకరిస్తారన్నారు. '4-స్టెప్ నాణ్యతా తనిఖీ' ద్వారా ఉత్పత్తి యొక్క నాణ్యతను నిర్ధారిస్తారన్నారు. అంబాలా, ఔరంగాబాద్, హొషియార్ పూర్, ధార్వాడ్, ఉనా, సూరి వంటి 130 కి పైగా నగరాల్లో ఈ సేవలు అందిస్తున్నట్లు ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు. ఇతరులు తమ వారపు/నెలవారీ బాస్కెట్ ను రూపొందిస్తున్నప్పుడు అమేజాన్ ఫ్రెష్ సెల్లర్స్ బ్యాంక్ భాగస్వాముల నుండి ఉత్తేజభరితమైన డీల్స్ పొందుతారన్నారు. అమేజాన్ ఫ్రెష్ భారతదేశంలో కిరాణా షాపింగ్ ను పునః రూపుదిద్దు తోందన్నారు. భారతదేశంలో 130 పట్టణాల్లో మా కస్టమర్స్ యొక్క ఇంటి ముంగిటకు మేము తాజా ఉత్పత్తి మరియు నిత్యావసరాలు తెస్తాం అన్నారు. కస్టమర్స్ కు సేవలు అందించడానికి విస్తరణ దృష్టి కేంద్రీకరణలు తమ నిబద్ధతను ప్రదర్శిస్తాయనీ, తాజా ఉత్పత్తి నాణ్యతా ఉత్పత్తులపై. మరియు నిత్యావసరాల కోసం ఉత్తమమైన ఆన్ లైన్ షాపింగ్ అనుభవాన్ని వారికి అందిస్తామన్నారు. ఇంకా, కస్టమర్స్ క్యాష్ బాక్, ఆఫర్స్, బ్యాంక్ డిస్కౌంట్స్ నుండి ప్రయోజనాలు పొందవచ్చునని చెప్పారు.

## ఇప్పీ తాజా ప్రచార కార్యక్రమం

# ఇప్పీ టాస్ ప్రారంభం




**తిరుపతి,జూన్ 18, (ఆంధ్రపత్రిక):** సన్‌ఫీస్ట్ ఇప్పీ తమ ఇన్‌స్టాగ్రామ్‌లో తమ తాజా ప్రచారం 'ఇప్పీ టాస్' గురించి వెల్లడించిన నూతన ప్రచార కార్యక్రమం ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐటిసి లిమిటెడ్ స్నాక్స్, నూడుల్స్,పాస్తా, ఫుడ్ బిజినెస్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ కవితా చతుర్వేదిమాట్లాడుతూ సన్‌ఫీస్ట్ ఇప్పీ సన్ ఫీస్ట్ నుండి ప్రముఖ ఇన్‌స్టంట్ నూడిల్,పాస్తా బ్రాండ్, దేశంలో ఎక్కువ మంది ఇష్టపడే క్రికెటర్లు -రాహుల్ ద్రవిడ్, జస్ప్రీత్ బుమ్రా సూర్య కుమార్ యాదవ్‌ల తో తీర్చిదిద్దిన సరికొత్త ప్రచారంతో ఇది తిరిగి వచ్చిందన్నారు. ఈ వినోదభరితమైన ప్రచారం తో క్రికెట్ ఉత్సాహం తారాస్థాయి చేరుకుం దన్నారు. జస్ప్రీత్ బుమ్రా,సూర్య కుమార్ యాదవ్ తమ ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్స్‌లో 'ది టాస్' గురించి పంచుకున్న పోస్టల వెనుక రహస్యం తెలుసుకోవాలనే ఆసక్తి తో ఇప్పటివరకు ఇంటర్నెట్ లో ఆసక్తి నెలకొంది అన్నారు. ఆటగాళ్ల పోస్ట ల వెనుక అర్థం తెలియక సతమతమైన అభిమానుల ఆసక్తిని మరింత పెంచుతూ, ఇతరులు కూడా దీనిపై వైరల్ చేశారన్నారు. ఈ నూతన ప్రచారంలో రాహుల్ ద్రావిడ్ ప్రారంభించారన్నారు. ఐటీసి సన్ ఫీస్ట్ ఇప్పి నూతన టీవీసి అందరినీ ఆకట్టుకుంటుందని చెప్పారు.

## చదువుకు సంపదలు సాటి రావు

### - రిటైర్డ్ ఏఎస్పి సాయన సుశీల్ రావు



**విజయవాడ , జూన్ 18, (ఆంధ్రపత్రిక):** చదువుకు ఏ సంపద లు సాటి రావని సమాజంలో మనిషిని ఉన్నతి స్థితికి తీసుకెళ్లేది చదువేనని రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ సాయన సుశీల్ రావు అన్నారు. గుడ్లవల్లేరు మండలం కవుత రం జిల్లా పరిషత్ హై స్కూల్ లో పదవ తరగతి ఇంగ్లిష్ మీడి యం పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మంగళవారం ఉదయం ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. 2023 -24 విద్యా సంవత్సరం పదో తరగతి పరీక్షల్లో 586 మార్కులు సాధిం చి జిల్లాలో తృతీయ స్థానం , గుడ్లవల్లేరు మండలంలో మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్న పి. మను బాలాజీకి ప్రశంసా పత్రం తో పాటు 5000 రూపాయల నగదు బహుమతిని సుశీల రావు తన చేతుల మీదుగా అందజేశారు. అలాగే అదే పాఠశాల కు చెందిన జె సాత్విక్ 560 మార్కులు, ఇ హిమలత 546 ,పి గౌసియా బేగం 538, పి నివేదిత 529, గుంజా దీపిక 520 మార్కులు సాధించగా వీరందరికీ ప్రశంసా పత్రాలతో పాటు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు చొప్పున నగదు బహుమతిని అందిం చారు .ఈ సందర్భంగా సుశీల రావు గారు మాట్లాడుతూ విద్యను ప్రోత్సహించాలనే తలంపుతోనే తన తల్లి దండ్రులు సాయన వీరభద్రయ్య -వీర రాఘవమ్మ పేరు మీద ఏర్పాటు చేసిన సేవా సమితి ద్వారా ప్రతిభ కనబరిచిన విద్యా ర్థులకు గత కొన్నేళ్ళుగా నగదు బహుమతులు అందిస్తున్నామ న్నారు. దానిలో భాగంగానే గుడ్లవల్లేరు మండలం కవుతరం శ్రీ కానూరి దామోదరయ్య జిల్లా పరిషత్ హై స్కూల్లో ఈ కార్యక్ర మాన్ని ఏర్పాటు చేశామన్నారు .ఇందుకు సంబంధించిన నగదు ను విదేశాల్లో ఉంటున్న తమ కుమార్తె సాయన సంధ్య అందజే యడం జరిగిందన్నారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు పద్మావతి తదితర టీచర్లు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మొక్కులు తీర్చుకున్న టీడీపీ నాయకులు

### పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణప్రసాద్



**మైలవరం, (ఇబ్రహీంపట్నం), జూన్ 18: (ఆంధ్రపత్రిక):** ఎన్డీఏ మహాకూటమి అఖండ విజయం సాధించిన సందర్భంగా ఇబ్రహీం పట్నం ఖాజమాన్యం 16వ వార్డులో టీడీపీ నాయకులు ఉప్పుతల గోపాలరావు మంగళవారం మొక్కు తీర్చుకున్నారు. ఈ కార్యక్ర మంలో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపికి ఘనస్వాగతం లభిం చింది. మహాకూటమి నేతలను ఆయన ఘనంగా అభినందించారు. ఎమ్మెల్యే కృష్ణప్రసాదుకి ఇబ్రహీంపట్నంలోని నాయకులు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ, జనసేన, టీడీపీ మహాకూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ల్యాప్ ట్యాబ్ లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు




**ఏ కొండూరు,జూన్ 18 (ఆంధ్రపత్రిక):** ఇంటర్మీడియట్ లో అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు మంగళవారం ఏ కొండూరు మండలంలోని కృష్ణారావు పాలెం గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ వెంకట్రావు కుమార్తెకు, అలాగే కంభంపాడు హరిజనవాడకు చెందిన బాలమర్తి రాజ శ్రీ, మరియు కుమ్మరి కుంట తండాకు చెందిన గుగులోతు శివ దుర్గ ప్రసాద్ కు లెనోవా ల్యాబ్ ట్యాబ్ లు స్వయంగా విద్యార్థుల ఇంటి దగ్గరికి వెళ్లి ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విద్య సంవత్సరంలో తిరువూరు నియోజవర్గ వ్యాప్తిగా పదవ తరగతిలో 500 మార్కులు సాధించిన విద్యార్థులకు రూ.10 వేల చొప్పున ప్రోత్సాహక బహుమతి అందజేసినట్లు ఆయన తెలిపారు. అలాగే ఇంటర్మీడియట్ లో అధిక మార్కులు సాధించి బీటెక్ చదువుతున్న పిల్లలను ప్రోత్సహించడం కోసం ల్యాబ్ ట్యాబ్ లు అందజేస్తున్నట్లు తెలిపారు.

ఈ ప్రక్రియను గత 20 సంవత్సరాల క్రితం ఒక్కొక్క విద్యార్థికి వెయ్యి రూపాయల చొప్పున ప్రోత్సాహక బహుమతి ఇవ్వడం ప్రారంభించినట్లు ఆయన పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో బాగా చదువుకునే పిల్లలకు రాజకీయాలతీతంగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశ పార్టీ అధ్యక్షులు గడ్డి కృష్ణారెడ్డి, తిరువూరు మాజీ ఏఎంసీ చైర్మన్ అలవాల రమేష్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు సిపాయి, బి గోపిరాజు, చీమలపాడు తెలుగుదేశం గ్రామ పార్టీ అధ్యక్షుడు బెజవాడ శంకర్, దుద్యాల స్వామి, మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి సాదం నరసింహారావు, జంగా స్టాలిన్, బెజవాడ ఆదిశేషు, పంబా గిరిబాబు, పీక్ల నాయక్, భీమా నాయక్, సూరిశెట్టి సుబ్బారావు, ఏ కొండూరు ఎస్సై చల్లా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మప్రచారానికి అంకితమైన సేవలు చేస్తున్నా సంస్థ ఇదిదీన్ని రాజకీయల లోనికి లాగవద్దు



**విజయవాడ,జూన్ 18, (ఆంధ్రపత్రిక):** రాష్ట్ర అధికార ప్రతినిధి అయిన నీలయపాలెం విజయ కుమార్ 1762024 వారు ప్రెస్ మీట్ మాట్లాడినారు సంస్థ పని తీరుపైన పూర్తి అవగాహన చేసు కోలేక పోవడం వలన వారు కొన్ని అనుమానాలు వ్యక్తపరిచారు. దేశ ధర్మం కోసం, హిందు ధర్మం కోసం,ఎటువంటి రాజకీయ ప్రమేయాలు లేకుండా ధర్మప్రచా రనికి అంకితమైన సేవలు చేస్తు న్నా సంస్థ ఇదిదీన్ని రాజకీయల లోనికి లాగవద్దు అని మనివి చేస్తున్నాము. సమరసత ఫౌండేషన్ చేస్తున్నా ధార్మిక సేవల పైన అవగాహన లేక కొన్ని వ్యాఖ్యలు చేసి ఉన్నారు. సమరసత సేవా ఫౌండేషన్ రాష్ట్రంలోని ప్రధాన పూజ్య స్వామీజీలు, మఠాధిపతులు, పీఠాధిపతుల ఆధ్వర్యంలో వారి అశిస్సులతో నిర్మాణమైన సంస్థ సమరసత సేవా ఫౌండషన్. 2016లో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగా ఆంధ్రప్రదేశ్ లో SC,ST, మత్సకార కాలనీలలో గుడి లేని చోట గుడి నిర్మాణంలో భాగంగా ప్రతి సంవత్సరం 500 దేవాలయాలు నిర్మాణం చెయ్యాలి అని GO 820 విడు దల చేయడము జరిగింది. ఆనాటి GO ఆధారంగా 2016 నుండి 2018 వరకు టీటీడీ వారి నిధులతో సమరసత సే వా ఫౌండేషన్ పర్యేక్షణలో 25 కోట్ల రూపాయలతో 502 దేవాలయాలు SC,ST, మత్స్యకార కాలనీలలో నిర్మాణము పూర్తి చేసియున్నాము. అప్పుడు ఒకొక్క గుడికి 5 లక్షలు ఇచ్చి ఉన్నారు. అదేవిధముగా సెప్టెంబర్ 2022లో టీటీడీ వారి శ్రీవాణి ట్రస్ట్ వారు 320 దేవాలయాల నిర్మాణానికి అనుమతి ఇచ్చి ఉన్నారు. ఒక్కొక్క దేవాలయాన్ని 10 లక్షల రూపాయలతో నిర్మాణం చేపట్టి ఉన్నాము. గతంలో కంటే దేవాలయాల కొలతలు పెంచి, ప్రహరీ గోడ, గుడి మండపముకి గ్రిల్లు చేర్చి ఇప్పటి నిర్మాణ ఖర్చులు దృష్టితో వారు గుడి నిర్మాణ ప్లాన్ నమూనాను మాకు ఇచ్చి ఉన్నారు. వారు ఇచ్చిన ప్లాన్ ప్రకారము SC,ST, మత్స్యకార కాలనీలలో దేవాలయాల నిర్మాణం ఆఖరి దశలో ఉన్నా యి. రాష్ట్రంలో మా సంస్థ నిర్మాణము చేసిన ప్రతి గుడి 10 లక్షల పైబడి ఖర్చుతో నిర్మాణ ము జరిగినది. దేవాలయ కమిటీ వారు స్థానికంగా ఉన్న హిందూ బంధువులు సహకారంతో దేవాలయాల నిర్మాణం అద్భుతంగా జరిగినవి. ప్రతి గుడికి ఆ కమ్యూనిటీ సభ్యులతో కమిటీ రిజిస్టర్ చేయించి వారి అభిష్టం మేరకు ఆ గుడి నిర్మాణ జరిగింది. ఆ కమిటి పేరుతో బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేయించి నిర్మాణ దశల ఆధారంగా గుడి కమిటీ ఖాతాకి నిధులు విడుదల జరిగింది. వారి గుడి నిర్మాణం వారే మేస్త్రిని ఏర్పాటు చేసుకొని నిర్మాణం చేసుకుంటున్న వారితో జరిగే ఆర్థిక లావాదేవీలన్నీ బిల్లులు రసీదులు డాక్యుమెంటేషన్ రూపంలో విడతలవారీగా టీటీడీకి సమర్పించడం జరిగింది. ప్రతి గుడిని టీటీడీ ఇంజనీర్లు మూడు విడతలుగా ఇన్స్పెక్షన్ చేయడం కూడా జరిగింది. ఈ 320 దేవాలయాలను టీటీడీ ఆడిట్ విభాగం ద్వారా అన్ని పరిశీలించి టీటీడీకి రిపోర్ట్ చేయడము జరిగినది. SSF కు సంబంధించిన ఆడిటర్ ఎప్పటికప్పుడు అకౌంట్స్ ఆడిట్ చేసి UC టీటీడీ వారికి సమర్పించడమైనది. మీరు గాని టీటీడీ అధికారులు కానీ ఎప్పుడైనా వచ్చి మా అకౌంట్స్ ని పరిశీలించు కోవచ్చు. అదేవిధముగా మేము నిర్మాణం చేసిన 320 దేవాలయాలను ప్రత్యేక్షంగా పరిశీలించు కోవడానికి మేము స్వాగతిస్తున్నాము.

## రైతులకు క్షేమ కానుక సుకృతి




**విజయవాడ,జూన్ 18, (ఆంధ్రపత్రిక):** క్షేమ జనరల్ ఇన్సూ రెన్స్ లిమిటెడ్, దేశంలోని కేంద్రపాలిత ప్రాంతాలలో ప్రధాన పంట బీమా పథకం సుకృతిని అందుబాటులోకి తీసుకు వచ్చిం ది. కేవలం రూ.499కే క్షేమ పంట బీమా పథకం అందు బాటులోకి ఉందని చీఫ్ అండర్ రైటింగ్ ఆఫీసర్ సీవీ. కుమార్ అన్నారు. మంగళవారం నగరంలోని ఓ హొటల్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎకరాకు బీమా చేయించుకోవడానికి రూ. 499 మాత్రమే ఖర్చువుతుందని తెలిపారు. రైతులకు తగి నంత శక్తిని తిరిగి అందించేలా 100 పైగా ఎక్కువ పంటలను రక్షించే పంట బీమా పథకాలు ఉన్నా యని తెలిపారు. రుతుపనాల రాకతో అన్ని ముఖ్య మైన ఖరీఫ్ పంటలు విత్తే కాలం మొదలవు తున్నందున ఈ భీమా ఉత్పత్తిని అందుబాటులోకి తెచ్చినట్టు చెప్పారు. సుకృతిని కొనుగోలు చేయడానికి క్షేమ యాప్లోకి లాగిన్ కావాలని, ప్రకృతి వైపరీత్యాలు, జంతువుల దాడి, విమానాల వల్ల పంటనష్టం కలిగితే పరిహారం పొందవచ్చని చెప్పారు. రైతులకు తమ పంటలను ముందుగా నిర్ణయించిన తొమ్మిది ప్రమాదాల జాబితా నుంచి ఒక పెద్ద, ఒక చిన్న ప్రమా దాల కలయికతో బీమాను ఎంచుకోవచ్చన్నారు. తమ పంటను ఏకక్కువగా ప్రభావితం చేసే పలు విపత్తుల నుంచి రైతులకు ఇవి భరోసా అందిస్తుందన్నారు. తుఫాను, ఉప్పెన, వరదలు, కొండచరియలు విరిగిపడటం, పంట నష్టాలు సైతం కవర్ చేసే విధంగా బీమా అందుబాటులో ఉందన్నారు.

### ఘనంగా అయ్యప్ప స్వామి వారి ఆలయ

## 26వ వార్షికోత్సవ మహోత్సవాలు



**కృత్తివెన్ను, జూన్ 18, (ఆంధ్రపత్రిక):** పెడన నియోజకవర్గం కృత్తివెన్ను మండలం కృత్తివెన్ను గ్రామంలో శ్రీ అయ్యప్ప స్వామి వారి ఆలయ 26వ వార్షికోత్సవ మహోత్సవాలు అంగరంగ వైభ వంగా జరిగాయి. స్వామివారికి మూడు రోజులపాటు ప్రత్యేక పూజ కార్యక్రమా లు,హోమాలు, స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. ప్రత్యేకంగా సోమవారం సాయంత్రం జరిగిన మురళి కోలాటం భక్తులను ఎంతగానో అలరించింది. ఈ వార్షి కోత్సవ మహోత్సవాలు చివరి రోజైనా మంగళవారం నాడు స్వామి వారి సన్నిధిలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కూనసాని నాగబాబు దంపతులు, పోకల త్రిమూర్తులు దంపతులు, కాట్రగడ్డ రాధాకృష్ణ దంపతులు మూడు రోజులు పూజా కార్యక్రమంలలో పాల్గొన్నా రు. వీరితోపాటు ఆలయ ధర్మకర్త తాడేపల్లి సర్వేశ్వరరావు, ఆలయ వైస్ చైర్మన్ పెదసింగు హనుమంతరావు మరియు కమిటీ సభ్యులు ఈ కార్యక్రమ నిర్వహణలో పాల్గొన్నారు.

# జీవీఎంసీ మేయర్ కుర్చీపై కూటమి కన్ను!

(మొదటిపేజీ తరువాయి)

సంగతి తెలిసిందే. గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ విషయానికి వస్తే అనకాపల్లి నుంచి భీమిలి వరకు 98 వార్డులతో విస్తరించి ఉన్న జీవీఎంసీలో 31 మంది కార్పొరేటర్లు 2021 లో గెలుపొందారు. బిజెపి 1 జనసేన 3 ఇండిపెండెంట్ నలుగురు కార్పొరేటర్లు ఉన్నారు. అప్పట్లో కూటమి లేదు కాబట్టి టిడిపి నుంచి పూర్తి స్థాయి మెజార్టీ రాకపోవడంతో వైసిపి మేయర్ పద పదవిని కైవసం చేసుకుంది. కూటమి కార్పొరేటర్లతో కలిపి ప్రస్తుతం ఆ సంఖ్య 40 కి చేరుకోనుంది. దీంతోపాటు బీమిలి నుంచి అనకాపల్లి వరకు గెలుపొందిన ఎమ్మెల్యేలకు కూడా జీవీఎంసీలో ఓటు హక్కు ఉంటుంది. ఎనిమిది మంది ఎమ్మెల్యేలు ఇద్దరు ఎంపీలు, ఇద్దరు ఎమ్మెల్సీలు, మొత్తం 12 మందితో ఆ సంఖ్య 50 కి దాటుపోయే అవకాశం మెండుగా కనిపిస్తుంది. దీనికి తోడు సార్వత్రిక ఎన్నికల ముందు దక్షిణ నియోజకవర్గం లో ముగ్గురు ఇండిపెండెంట్, ఒక వైసీపీ కార్పొరేటర్లు ప్రస్తుతం టిడిపి వైపు మొగ్గు చూపిస్తున్నారు. దీంతో కూటమికి ఇంకా బలం చేకూరే అవకాశాలు కల్పిస్తున్నాయి. వైసీపీకి ఇటీవల ఇద్దరు రాజ్యసభ సభ్యులుగా ఎన్నికయ్యారు. మరో ఒక ఎమ్మెల్సీ కూడా ఉన్నారు. అయినప్పటికీ వైసీపీకి బలం సరిపోదని సమీకరణాలు చేస్తున్నారు. అవిశ్వాస నోటీసు పంపించి ప్రత్యేక సమావేశం కమిషనర్, జెసి లేదా, కలెక్టర్ పెడతారా లేక డైరెక్ట్ గా జనరల్ బాడీ సమావేశం అయితుండగా అవిశ్వాసం లేవనెత్తుతార అన్నది సస్పెన్షన్గా మారింది. కూటమి నుంచి నోటీసు ఇస్తే మేయర్ సైతం కార్పొరేటర్లు స్థానంలో కూర్చొని ఉండగా, పైన తెలిపిన ముగ్గురిలో ఒకరు సమావేశాన్ని నిర్వహిస్తారు. లేదంటే జనరల్ బాడీ సమావేశం నిర్వహించేటప్పుడు అవిశ్వాస తీర్మానం పెట్టి మోజువాణి (ప్రివిలేజ్) పద్ధతిలో వెళ్తారా వేచి చూడాలి. ఈ తతంగం ఇటీవల గెలిచిన ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం పూర్తయిన తర్వాత ఈనెల 24, 25, 26 తేదీల్లో అసెంబ్లీ సమావేశాలు జరుగుతాయని కూడా ముందస్తు సమాచారం వెలుబడింది. అందులో భాగంగా జీవీఎంసీ టిడిపి ఫ్లోర్ లీడర్ కార్యాలయంలో కూటమి కార్పొరేటర్ సభ్యులు మంగళవారం సమావేశమయ్యారు.



## 21 నుంచి ఎపి అసెంబ్లీ సమావేశాలు

(మొదటిపేజీ తరువాయి)

సారించారు. ఇందులో భాగంగా అయిదు గ్యారంటీలపై సంతకాలూ చేశారు. 21, 22 తేదీల్లో ఇక ఏపీ అసెంబ్లీ సమావేశం కానుంది. ఈ నెల 21, 22వ తేదీల్లో అసెంబ్లీని సమావేశ పర్చాలని ప్రభుత్వం నిర్ణయించుకుంది. మొన్నటి ఎన్నికల్లో విజయం సాధించిన 175 మందీ శాసన సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేస్తారు. ప్రొటెం స్పీకర్ వారితో ప్రమాణం చేయిస్తారు. ప్రొటెం స్పీకర్‌గా పొన్నూరుకు చెందిన తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే ధూలిపాళ్ల నరేంద్ర అపాయింట్ అయ్యే అవకా శాలు ఉన్నాయి. స్పీకర్‌గా ఆ సీనియర్.. మంత్రుల ప్రమాణ స్వీకారం అనంతరం స్పీకర్, డిప్యూటీ స్పీకర్‌ను ఎన్నుకుంటారు సభ్యులు. అనకాపల్లి జిల్లా నర్సీపట్నానికి చెందిన తెలుగుదేశం పార్టీ శాసన సభ్యుడు, మాజీ మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడిని స్పీకర్‌గా నామినేట్ చేస్తారని తెలు స్తోంది. డిప్యూటీ స్పీకర్‌గా జన సేన పార్టీకి చెందిన నెల్లిమర్ల శాసన సభ్యురాలు లోకం మాధవిని ఎంపిక చేసే అవకాశాలు ఉన్నాయి. 24 నుంచి దీని తరువాత ఒక రోజు విరామం ఉంటుంది. మళ్లీ 24వ తేదీ నుంచి అసెంబ్లీ సమా వేశాలు యధాతథంగా కొనసాగుతాయి. పెండింగ్ బిల్లులు, మెగా డీఎస్సీ, ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు, పింఛన్ల పెంపు, ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయా ణం.. వంటి అంశాలు ఈ సమావేశంలో చర్చకు రావచ్చు.

## అక్రమ కేసులు రద్దు చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

అన్నారు. నియోజకవర్గంలో నెలకొన్న అనేక సమస్యలపై తనకు పూర్తిస్థాయి అవగాహన వస్తోందని ఆయన 'ఎక్స్' ద్వారా వెల్లడించారు. "నా దృష్టికి ప్రజలు తీసుకొచ్చిన సమస్యలను ఆయాశాఖల అధికారులకు పంపి నిర్ణీత సమయంలో పరిష్కరించేందుకు ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేశాను. మంగళగిరిని దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఎన్నికల ముందు ఇచ్చిన హామీకి కట్టుబడి ఉన్నా. ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకునేందుకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకుంటున్నా" అని పోస్టు పెట్టారు. ప్రజా సమస్యలు తెలుసుకుని అండగా నిలిచేందుకు మంత్రి నారా లోకేశ్ చేపట్టిన 'ప్రజాదర్బార్' మంగళగిరి ప్రజలకు సాంత్వన కలిగిస్తోంది. సమస్యలు విన్న వించేందుకు వచ్చిన వారికి ఆయన భరోసా కల్పిస్తున్నారు. మంగళవారం నిర్వహించిన ప్రజాదర్బార్కు ప్రజలతో పాటు పలువురు ఉద్యోగులు, మీ సేవ నిర్వాహకులు వచ్చారు. తమకు న్యాయం చేయాలని మీసేవ నిర్వాహకులు కోరారు. గత ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులను రద్దు చేయాలని సీపీఎస్ ఉద్యోగుల సంఘం నేతలు విజ్ఞప్తి చేశారు. తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను ఆయా శాఖలకు పంపించేందుకు లోకేశ్ ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేశారు. వారి ద్వారా సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని ఆయన తెలిపారు.

## నీట్ వివాదం..

(మొదటిపేజీ తరువాయి)

భారత సర్వోన్నత న్యాయస్థానం తీవ్రంగా మండిపడింది. ఎక్కడైనా 0.001 శాతం నిర్లక్ష్యం ఉన్నా.. దాన్ని సకాలంలో పరిష్కరించాలని స్పష్టం చేసింది. పరీక్ష నిర్వహిస్తున్న సంస్థగా.. న్యాయంగా వ్యవహరించాలి. ఏదైనా తప్పిదం జరిగితే.. తప్పు జరిగిందని అంగీకరించాలి. ఈ చర్యలు తీసుకోనున్నాం అని వివరించాలి. కనీసం అదైనా మీ పనితీరుపై విశ్వాసం కలిగిస్తుందని ఎన్టీఏకు సుప్రీం ధర్మాసనం పేర్కొంది. దేశంలోనే అత్యంత కఠినమైన పరీక్షకు సిద్ధమయ్యేందుకు విద్యార్థులు పడే శ్రమను మరిచిపోకూడదని తెలిపింది. వ్యవస్థను మోసం చేసే వ్యక్తి వైద్యుడైతే.. సమాజానికి ఎంత హానికరమో ఆలోచించాలని వ్యాఖ్యానించింది. ఈ ఏడాది మే నెలలో నిర్వహించిన నీట్ పరీక్షను రద్దు చేయాలని దాఖలైన పిటిషన్‌పై జస్టిస్ విక్రమనాథ్, జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టీలతో కూడిన వెకేషన్ బెంచ్ మంగళవారం విచారణ జరిపింది. ఎన్టీఏ నుంచి సకాలంలో చర్యలు ఆశిస్తున్నామన్న ధర్మాసనం.. తదుపరి విచారణను జులై 8న చేపడతామని తెలిపింది. అంతకుముందు ఇదే అంశంపై విచారణ జరిపిన సుప్రీం ధర్మాసనం.. నీట్-యూజీ (2024) పరీక్ష పవిత్రతకు విఘాతం కలిగిందని వ్యాఖ్యానించింది. దీనికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఎన్టీఏపైనే ఉందని తెలిపింది. ప్రశ్నపత్రం లీకేజీ, ఇతరత్రా అక్రమాలు జరిగినందున ఈ పరీక్షను రద్దు చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్లకు సమాధానం ఇవ్వాలని కేంద్రం, ఎన్టీఏలను ఆదేశించింది. అయితే, ఎంబీబీఎస్, బీడీఎస్, ఇతర కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే కౌన్సెలింగ్ ప్రక్రియను నిలిపివేసేందుకు మాత్రం నిరాకరించిన సంగతి తెలిసిందే.

## నీట్ ఆందోళనలపై ప్రధాని మౌనం

(మొదటిపేజీ తరువాయి)

మంగళవారం విమర్శలు గుప్పించారు. పరీక్ష పేపర్ లీక్‌లకు వ్యతిరేకంగా బలమైన విధానాల రూప కల్పనకు పార్లమెంటు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. భాజపా? ఆ కూటమి పాలిత రాష్ట్రాలైన బిహార్, గుజరాత్, హరియాణాల్లో జరిగిన అరెస్టులు పరీక్షలో అవినీతి జరిగిందని రుజువు చేస్తున్నాయని చెప్పారు. నీట్ పరీక్షలో 24లక్షల మందికి పైగా విద్యార్థుల భవిష్యత్తు తారుమారు అయినా మోదీ ఏమీ పట్టనట్లుగా ఎప్ప టిలాగే మౌనం వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భాజపా పాలిత రాష్ట్రాలు పేపర్ లీక్‌కు కేంద్రంగా మారాయని మండిపడ్డారు. కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో పేపర్ లీకేజీలు కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిందన్న అంశాన్ని గుర్తు చేశారు. 2024 నీట్ పరీక్ష నిర్వహణలో ఎవరైనా 0.001 శాతం నిర్లక్ష్యం వహించినా క్షుణ్ణంగా పరిష్కరించాలని సుప్రీంకోర్టు మంగ ళవారం ఆదేశించింది. ఎన్టీఏ ఆల్ ఇండియా ప్రీ-మెడికల్ ప్రవేశ పరీక్షను నిర్వహిస్తుంది. మే 5న జరిగిన పరీక్షలో విద్యార్థులకు ఇచ్చిన గ్రేస్ మార్కులతో సహా ఫిర్యాదుదారులు లేవనెత్తిన రెండు వేర్వేరు పిటిషన్లను ధర్మాసనం విచారించింది.

## పెరిగిన టమాటా ధరలు

(మొదటిపేజీ తరువాయి)



**అమరావతి, జూన్ 18 (ఆంధ్రపత్రిక):** రాష్ట్ర వ్యాప్తంగా పెరిగిన టమాటా ధరలపై మార్కెటింగ్ శాఖ ఉన్నతాధికారులు మంగళవారం సమీక్ష నిర్వహించారు. రిటైల్ మార్కెట్లో కిలో టమాటా ధర రూ. 55 నుంచి రూ.65 పలుకుతుండగా.. రైతు బజారులో కిలో రూ.54 ఉందని అధికారులు తెలిపారు. పొరుగు రాష్ట్రాల్లో టమాటా సాగు లేకపోవడం, చిత్తూరు జిల్లాలో మాత్రమే ఉత్పత్తి కారణంగా డిమాండ్ పెరిగినట్టు వెల్లడించారు. వర్షాల ప్రభావంతోనూ ధర పెరిగినట్టు అంచనా వేస్తున్నారు. ధరల స్థిరీకరణ నిధి ద్వారా చిత్తూరు జిల్లాలోని మార్కెట్ల నుంచి టమాటా కొనుగోలు చేసి.. రైతు బజార్లలో విక్రయించాలని నిర్ణయించారు. చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లోని మార్కెట్ల నుంచి దాదాపు 30 టన్నుల టమాటా కొనుగోలు చేసి గుంటూరు, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లోని రైతు బజార్ల ద్వారా కొనుగోలు ధరలకే విక్రయించనున్నట్టు చెప్పారు. టమాటా కొనుగోళ్ల కోసం ప్రతి జిల్లా అధికారి ఆధీనంలో రూ.5 లక్షలతో రివాల్వింగ్ ఫండ్ ఏర్పాటు చేసినట్టు మార్కెటింగ్ శాఖ సీఈవో తెలిపారు.

## ఈవిఎంలను తప్పుపట్టడం దారుణం

**అమరావతి, జూన్ 18 (ఆంధ్రపత్రిక):** ఎపి ఎలాన్ మస్క్‌లాగా జగన్ తయారయ్యారని మాజీ మంత్రి, తెదేపా ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రక్రియపై చేస్తున్న వ్యాఖ్యలు ఆయనలో ఇంకా మార్పు లేదనడానికి సంకేతమన్నారు. ఎన్నికల ప్రక్రియపై వైకాపా అధ్యక్షుడు వైఎస్ జగన్ స్పందించారు. ప్రజాస్వామ్య దేశాల్లో బ్యాలెట్ల ద్వారానే ఎన్నికలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ (ట్విటర్)లో పోస్టు చేశారు. జగన్ పెట్టిన పోస్టుపై తెదేపా నేతలు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. 2019 ఎన్నికల్లో గెలిచినప్పుడు జగన్ ఏం మాట్లాడారో గుర్తుచేసుకోవాలని సూచిం చారు. న్యాయం అందడమే కాదు.. అందజేసినట్లు కూడా కనిపించాలి. ప్రజాస్వామ్యం నిస్సందేహంగా బలంగా ఉన్నట్లు కనిపించాలి. ప్రపంచ వ్యాప్తంగా ప్రజాస్వామ్య దేశాల్లో బ్యాలెట్ల ద్వారానే ఎన్నికల ప్రక్రియ జరుగుతోంది. అభివృద్ధి చెందిన దేశాల్లోనూ ఈవీఎంలు కాకుండా బ్యాలెట్లు వాడుతున్నారు. ప్రజాస్వామ్య స్ఫూర్తి నిలబెట్టేందుకు మనం కూడా అదే దిశగా పయనించాలని ఎక్స్ (ట్విటర్)లో జగన్ పేర్కొన్నారు. జగన్ ఇంకా షాక్ నుంచి తేరుకోలేదని మాజీ మంత్రి, తెదేపా ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. ఏపీ ఎలాన్ మస్క్‌లా జగన్ మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. గెలిస్తే తన గొప్ప.. ఓడితే ఈవీఎంల తప్పా? 2019 ఎన్నికల్లో గెలిచినప్పుడు జగన్ ఏం మాట్లాడారో గుర్తుచేసుకోవాలి. ఆత్మస్తుతి, పరనింద మాని ఇకనైనా ఆయన ఆత్మవిమర్శ చేసుకోవాలని సోమిరెడ్డి అన్నారు. మరో నేత బుద్దా వెంకన్న స్పందిస్తూ.. గత ఎన్నికల్లో వైకాపాకు 151 సీట్లు వచ్చినప్పుడు అది మీ విజయమా?.. మాకు 164 వస్తే ఈవీఎంల గురించి మాట్లాడతారా? పులివెందులలో రాజీనామా చేసి ఉప ఎన్నికకు రావాలి. బ్యాలెట్ పేపర్ విధానంలో ఉప ఎన్నిక నిర్వహించాలని అందరం ఈసీని కోరదాం. జగన్‌కు మొన్న వచ్చిన మెజారిటీ అయినా వస్తుందో.. రాదో చూద్దాం. ఇకనైనా ఆయన చిలక జోస్యం ఆపాలని వ్యాఖ్యానించారు.

## ఎపి ప్రభుత్వం కీలక నిర్ణయం

(మొదటిపేజీ తరువాయి)

అమలు చేసింది. తాజాగా పూర్వపు పేర్లనే మళ్లీ తీసుకొస్తూ సాంఘిక సంక్షేమ శాఖ జీవో విడుదల చేసింది. ఆ మేరకు వెబ్సైట్లు, ఇతర చోట్ల మార్పులు చేయాలని ఆదేశించింది.

**మారిన పథకాల పేర్లివే..**

జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన ఇకపై పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్ జగనన్న విదేశీ విద్యా దీవెన అంబేడ్కర్ ఓవర్సీస్ విద్యానిధి వైఎస్సార్ కల్యాణమస్తు ..చంద్రన్న పెళ్లికానుక వైఎస్సార్ విద్యోన్నతి.. ఎన్టీఆర్ విద్యోన్నతి జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం.. ఇన్సెంటివ్స్ ఫర్ సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్.

## సచివాలయంలో పవన్ సందడి

(మొదటిపేజీ తరువాయి)



చేసుకున్నారు. అనంతరం పేషీలో కూర్చొని సరదాగా ముచ్చటించారు. ఈ సందర్భంగా పలు కీలక విషయాలు చర్చకు వచ్చినట్లుగా తెలుస్తోంది. భేటీ కావడానికి వచ్చిన పవన్‌కు సీటులో నుంచి లేచి ఎదురెళ్లి మరీ.. ఆలింగనం చేసుకున్న సీఎం స్వాగతం పలికారు. ఈ సందర్భంగా.. సీఎం చాంబర్‌లో ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అధికారిక చిహ్నం చూపించిన పవన్.. 'మీరు ఆ గుర్తుకు హుందాతనం తెచ్చారు సార్' అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలకు చంద్రబాబు స్పందిస్తూ 'ధన్యవాదాలు పవన్' అని అన్నారు. ప్రభుత్వ ఏర్పాటు తర్వాత తొలిభేటీ కావడంతో ఈ సందర్భంగా పలు అంశాలపై ఇరువురి మధ్య చర్చ జరిగింది. రేపు బాధ్యతలు తీసుకోనున్న విషయంపై కూడా చర్చకు వచ్చినట్లు తెలిసింది. ఈ భేటీలో పవన్‌తో పాటు మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ కూడా ఉన్నారు. సచివాలయంలోకి మునుపెన్నడూ రాని పవన్ కల్యాణ్.. కూటమి ప్రభుత్వం ఏర్పడటం, డిప్యూటీ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత తొలిసారి అడుగుపెట్టారు. ఈ సందర్భంగా సచివాలయం వెళ్లే దారులు మొదలుకుని లోపలికి అడుగుపెట్టేంతవరకూ అడగడుగునా ఘన స్వాగతం పలికారు. పవన్‌కు అమరావతి రైతులు, మహిళలు అపూర్వ స్వాగతం పలికారు. దారి పొడవునా పూలాభిషేకంతో ఆహ్వానించారు. మందడంలో చెక్కతో చేసిన నాగలిని పవన్‌కు కానుకగా రైతులు చేశారు. అనంతరం సచివాలయంకు వెళ్లిన పవన్‌కు అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన డిప్యూటీ సీఎం.. సచివాలయంలో సెకండ్ బ్లాక్‌కు వెళ్లి తన చాంబర్‌ను పరిశీలించారు. తొలుత అధికారులను పరిచయం చేసుకున్న పవన్.. ఆ తర్వాత మంత్రులు నాదెండ్ల, కందుల దుర్గేష్‌తో భేటీ అయ్యారు. అనంతరం ఈ ముగ్గురూ కలిసి సీఎం చంద్రబాబు చాంబర్‌కు వెళ్లి సమావేశమయ్యారు. మరోవైపు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ కోసం విజయవాడలో క్యాంపు కార్యాలయం సిద్ధమవుతోంది. మంగళవారం ఆయన పరిశీలించి అంగీకారం తెలిపారు. ఉదయం గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకున్న ఆయన.. నేరుగా విజయవాడలోని జలవనరులశాఖ అతిథిగృహం వద్దకు వెళ్లారు. డిప్యూటీ సీఎంకు ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. ఆ తర్వాత పోలీసు సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆర్ట్ డైరెక్టర్ ఆనంద్‌సాయితో కలిసి ఆ భవనాన్ని పవన్ పరిశీలించారు. పైఅంతస్తులో నివాసం.. కింది అంతస్తులో కార్యాలయం ఏర్పాటుచేయాలని నిర్ణయించారు. పక్కనే సమావేశమందిరం అందుబాటులో ఉండటంతో ఈ భవనంలో ఉండేం దుకు పవన్ అంగీకరించినట్లు సమాచారం. అధికారులకు ఆయన కొన్ని మార్పులు సూచించారు. అనంతరం జనసేన పార్టీ కార్యాలయానికి బయల్దేరి వెళ్లారు.

## వయనాడ్ నుంచి ప్రియాంక పోటీ

(మొదటిపేజీ తరువాయి)

శశిథరూర్ స్పందిస్తూ.. "ఇక సందేహాలు అంటూ ఏమీ లేవు. వయనాడు గెలుచుకునేది ప్రియాంకే" అని ఆమె ఫోటోను షేర్ చేశారు. కేరళ ప్రజల తరఫున గళమెత్తేందుకు ప్రియాంక పార్లమెంట్ కు వెళ్లనున్నారని.. ఇకపై ఇద్దరు గాంధీలు పోరాటానికి సిద్ధమయ్యారని పార్టీ నేత సచిన్ పైలట్ పేర్కొన్నారు. ప్రియాంక రాకపై స్థానిక మహిళా ఓటర్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాహుల్ ఇక్కడ లేరనే భావనను ఆమె భర్తీ చేయగలరని పేర్కొన్నారు.

**తొలి మహిళా ఎంపి ఆమేనా..?**

ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కేరళ నుంచి ఆయా నియోజకవర్గాల్లో పోటీ చేసిన మహిళా అభ్యర్థులు విజయం సాధించలేకపోయారు. ఒకవేళ వయనాడ్లో జరిగే ఉప ఎన్నికలో ప్రియాంక గెలిస్తే.. 18వ సార్వత్రిక ఎన్నికల్లో కేరళలో గెలుపు పతాకం ఎగురవేసిన తొలి మహిళా ఎంపీగా నిలువను న్నారు. వయనాడ్లో రాహుల్ కంటే ప్రియాంక గాంధీ అత్యధిక మెజార్టీతో విజయం సాధిస్తారని స్థానిక పార్టీ నేతలు మీడియా ఎదుట విశ్వాసం వ్యక్తం చేశారు. కాగా.. 2019 నుంచి రాజకీయాల్లో క్రియాశీలక పాత్ర పోషిస్తున్న ప్రియాంక ఏ స్థానంలోనూ అప్పటివరకు పోటీ చేయలేదు. కాంగ్రెస్ పై అభిమానం చూపుతున్న వయనాడ్లో ఆమె తొలిసారి పోటీ చేస్తే కచ్చితంగా విజయం సాధిస్తారని " హస్తం పార్టీ ధీమా వ్యక్తం చేస్తోంది.

## నేడు వైసిపి సమావేశం

**అమరావతి,జూన్ 18 (ఆంధ్రపత్రిక):** ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోయిన వైసీపీ..తాజా పరిస్థితిపై పోస్టుమార్టం మొదలు పెట్టింది. తమదే అధికారమని, విశాఖలోనే ప్రమాణం అని జగన్ కుండ బద్దలు కొట్టి చెప్పారు. లక్షల కోట్లు అప్పులు చేసి, ప్రజల ఖాతాల్లో వేసినా ప్రజలు నమ్మలేదు. ఈ క్రమంలో వరుస సమావేశాలతో తాడేపల్లి క్యాంప్ ఆఫీసులో జగన్ బిజీబిజీగా గడుపుతున్నారు. ఈ క్రమంలో పార్టీ అనుసరించాల్సిన వ్యూహం, భవిష్యత్ కార్యాచరణకు సిద్ధం అవుతున్నారు. ఈ నెల 19న బుధవారం వైసీపీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనుంది. పార్టీ అధినేత వైఎస్ జగన్ అధ్యక్షతన ఈ సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి కూడా క్యాంప్ ఆఫీస్ వేదిక కానుంది. ఈ కీలక సమావేశానికి గెలిచిన 10 మంది ఎమ్మెల్యేలతో పాటు, ఎన్నికల్లో పోటీచేసిన ఎమ్మెల్యే అభ్యర్థులు అందర్నీ హైకమాండ్ ఆహ్వానించింది. వీరితో పాటు ఎంపీలు మినహా పార్లమెంట్‌కు పోటీచేసిన అభ్యర్థులను కూడా ఆహ్వాని స్తున్నట్లు కేంద్ర కార్యాలయం ఓ ప్రకట నలో పేర్కొంది. ఈ సమావేశంలో వైఎస్ జగన్ పరాజయానికి కారణాలను సమీక్షించనున్నారు. ఎవరెవరు ఎటు అడుగులు వేసారనే విషయంపై పూర్తి స్పష్టత కూడా రానుంది. అయితే ఎవరున్నా, లేకున్నా.. జీరోతోనే వైసీపీ మొదలైందన్న విషయాన్ని వైసీపీ నేతలు కొందరు గుర్తు చేస్తూ, సోషల్ మీడియాలో చెప్పుకుంటున్న పరిస్థితి. అసలే ప్రతిపక్ష హోదా లేదు.. ఇక ఉన్న ఎమ్మెల్యేల్లో ఎవరైనా జంప్ అయితే ఏంటి పరిస్థితి..? అనే దానిపై ఒకింత గందరగోళంగానే ఉందని తెలుస్తోంది. ఎంత మంది జగన్‌తో ఉన్నారనే దానిపై సమావేశాల తరవాత పూర్తి స్పష్టత వచ్చే యనుందన్న మాట. వాస్తవానికి ఇప్పటికే కొందరు ఎమ్మెల్యేలు టీడీపీతో, ఒకరిద్దరు ఎంపీలు బీజేపీలోకి టచ్‌లోకి వెళ్లిన ట్లుగా వార్తలు గుప్పుమంటు న్నాయి. రెండు మూడ్రోజులుగా మీడియాలో, సోషల్ మీడి యాలో జంపిం గ్‌లపై హడావుడి జరుగుతున్నప్పటికీ ఎక్కడా స్పందించిన దాఖలాల్లేవ్.. కనీసం ఖండించిన పరిస్థితులు కూడా లేవు. మరి మౌనానికి అర్థం అంగీ కారమేనా లేదా అన్నది.. బుధ వారంతో తేలిపోనుంది. ఇదంతా ఒక ఎత్తయి తే తన హయాంలో జరిగిన అవినీతి అక్రమాలపై కూటమి ప్రభుత్వం విచా రణలకు రంగం సిద్ధం చేస్తోంది. తాడేపల్లి ప్యాలెస్‌కు ఫర్నీచర్ కొనుగోళ్లుమొదలు, రుషికొండలో భవనాల నిర్మాణం వరకు అన్నింటిపైనా విచారణ సాగేలా ఉంది. వీటిపై జగన్ సమాధానం సిద్ధం చేసుకో బోతున్నారు. అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపైనా ఎమ్మెల్యేలతో చర్చించే అవకాశం.

## పకడ్బందీగా రేషన్ పంపిణీ

(మొదటిపేజీ తరువాయి)

రేషన్‌ను ఇక మరింత పకడ్బందీగా చేయాలని ఆలోచిస్తోంది. అధికా రంలోకి వచ్చి రాగానే తెల్లరేషన్ కార్డుదారులకు బియ్యంతో పాటు కంది పప్పు, పంచదార ఇచ్చేందుకు చర్యలు చేపట్టింది. వైఎస్ జగన్ ప్రభుత్వం ఏడాది నుంచి కందిపప్పు పంపిణీని నిలిపివేసిం ది. ఈ విషయం తెలుసుకున్న చంద్రబాబు ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డు ఉన్నవారికి కందిపప్పుతో పాటు పంచదార సరఫరా చేయాలని భావి స్తోంది. కందిపప్పును వైసీపీ ప్రభుత్వం నిలిపి వేయడంతో సామాన్యులు ఏడాది నుంచి బహిరంగ మార్కెట్లలో అధిక ధరలకు కొనుగోలు చేస్తున్నారు. తమ ప్రభుత్వం పేదలు, లబ్ధిదారులతో పాటు అన్ని వర్గాల వారికి సంక్షేమంతో పాటు అభివృద్ధిపై దృష్టి పెట్ట నుందని చంద్రబాబు ఇప్పటికే స్పష్టం చేశారు. ఈ క్రమంలో రేషన్ షాపుల ద్వారా కంది పప్పు ఇవ్వడం లేదని ఆరోపణలు వచ్చాయి. మార్కెట్లో దరలు పెరిగినందను పేదలకు అందుబాటులో నిత్యావసరాలు తీసుకుని వచ్చే క్రమంలో మరిన్ని సరుకులు అందించే ఆలోచన చేస్తున్నారు. ఇందుకు డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ కూడా సుముఖత వ్యక్తం చేసినట్లు సమాచారం. సత్వరమే సరఫరా మొదలుపెట్టాలని సీఎం చంద్రబాబు ఆదే శాలతో పౌరసరఫరాల శాఖ అధికారులు కదిలారు. కందిపప్పును కొనుగోలు చేసి ఎంఎల్ఎస్ పాయింట్లకు తరలిస్తున్నారు. ఈ నెల 20వ తేదీ నుంచి బియ్యం, కందిపప్పు, ఆయిల్ ప్యాకెట్లు, పంచదారను రేషన్ షాపులకు సరఫరా చేయాల్సి ఉంది. జులై 1వ తేదీ నుంచి తెల్లరేషన్ కార్డుదారులకు బియ్యంతో పాటు కందిపప్పు, పంచదారను పంపిణీ చేయనున్నారు. ఈ మేరకు పౌరసరఫరాల శాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎం ఎల్ఎస్ పాయింట్ లోకి వచ్చిన కందిపప్పు, చక్కెరతో పాటు అక్కడి సరుకుల నాణ్యతను అధికారులు పరిశీలి స్తున్నారు. ఏపీ ఆహార, పౌరసరఫరాలశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాదెండ్ల మనోహర్ రెండు రోజుల కిందట తెనాలిలో తనిఖీలు చేపట్టారు. అంగన్‌వాడీలకు ఇచ్చే కందిపప్పు, నూనెతో పాటు వైట్ రేషన్ కార్డుదారులకు ఇచ్చే పంచదారలో ఎక్కడ చూసిన తక్కువ తూకంతో సరుకులు పంపిణీ జరుగుతోందని గుర్తిం చారు. కందిపప్పు, నూనె అయితే 50 నుంచి 100 గ్రాములు తక్కువ ఉందని నిల్వ గోదాములను తనిఖీ చేసినప్పుడు వెల్లడైంది. అనంతరం మంగళగిరిలోనూ మంత్రి నాదెండ్ల మనోహర్ తనిఖీలు చేయించారు. అక్కడ సైతం నిర్దేశిత పరిమాణం కంటే తక్కువ తూకంతో పంపిణీ జరుగుతున్నట్లు తేలింది. ఈ క్రమంలో ఏపీ వ్యాప్తంగా కంది పప్పు, పంచదార, నూనె ప్యాకెట్ల పంపిణీ నిలిపేయాలని మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదే శించడం తెలిసిందే. ఈ అవకతవకలు జరగడానికి కారణాలపై రెండు రోజుల్లో సమగ్ర నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. దీంతో ఈ నెల రేషన్‌లో సరుకుల జాబితాను సిద్ధం చేయబోతున్నారు.

## పీఎం కిసాన్ నిధులు విడుదల

(మొదటిపేజీ తరువాయి)

నెలలకు రూ.2 వేల చొప్పున మొత్తం రూ.6 వేలు ఇస్తారు. ఇప్పటి వరకు 16 విడతలుగా అన్నదాతల ఖాతాల్లో రూ.32 వేలు జమ చేశారు. పీఎం కిసాన్ యోజన పథకం నుంచి లబ్ధి పొందాలంటే.. రైతులు తప్పనిసరిగా ఇ కేవైసీ చేసుకోవాలి. ఇ కేవైసీ చేసుకుంటేనే రైతులకు డబ్బులు వస్తాయి. ఇప్పటికీ ఇ కేవీసీ చేసుకోకుంటే.. చేసుకోవచ్చు. దాని కోసం పీఎం కిసాన్ వెబ్ సైట్ కు వెళ్లాలి. ఇ కేవైసీపై క్లిక్ చేయాలి. ఆధార్ నంబర్ ఎంటర్ చేయాలి. ఆ తర్వాత మీ ఫోన్ నంబర్ ఎంటర్ చేయాలి. ఆ తర్వాత ఆధార్ అథంటికేషన్ ఓటీపీ వస్తుంది. ఓటీపీ నంబర్ ఎంటర్ చేయగానే మీ మీ ఇ కేవైసీ పూర్తి అవుతుంది. అయితే మీ ఆధార్ నంబర్ ఫోన్ నంబర్ తో లింక్ అయి ఉండాలి. పీఎం కిసాన్ యోజన డబ్బులు జమ అయ్యాయో కాలేదు కూడా తెలుసుకోవచ్చు.

## అస్సాంలో వరదల బీభత్సం

- వరదల్లో చిక్కుకున్న పలు జిల్లాలు
- వరదలకు నిరాశ్రయులైన 6వేల మంది



**అస్సాం,జూన్ 18 :** అస్సాంలో వరదలు బీభత్సం సృష్టిస్తున్నాయి. వరదల్లో దాదాపు లక్షకు మందికి పైగా ప్రభావితమయ్యారని అస్సాం స్టేట్ డిజాస్టర్ మేనేజ్ మెంట్ అథారిటీ తెలిపింది. సోమవారం నాటికి ఎనిమిది జిల్లాల్లో బాధితుల సంఖ్య 1.05లక్షలు అని పేర్కొంది. వరదలు, తుఫానుల కారణంగా బక్సా, బార్‌పేట, దర్రాంగ్, ధేమాజీ, గోల్ పరా, కరీంగంజ్, నాగావ్, నల్బరీ జిల్లాల్లో 1,05,700 మందికి పైగా బాధితులు నిర్వాసితులయ్యారు. అత్యధికంగా కరీంగంజ్‌లో 95,300 మంది వరదలకు ప్రభావితులయ్యారని పేర్కొంది. తీవ్రంగా దెబ్బతిన్న ఇతర జిల్లాల్లో చాలామంది నిర్వాసితులయ్యారు. నాగావ్‌లో 5వేల మంది ప్రభావితమయ్యారని, 3,600 మందిపైగా దేమాజీ వరద నీటిలో కొట్టుమిట్టాడుతున్నారు. రాష్ట్రంలోని నాలుగు జిల్లాల్లో దాదాపు 6వేల మందికి పైగా వరదల్లో చిక్కుకున్నారు. అలాగే ఈ ఏడాది వరదలు, కొండచరియలు విరిగిపడటం, తుఫాను కారణంగా మరణించిన వారి సంఖ్య 34కి చేరిందని అస్సాం స్టేట్ డిజాస్టర్ మేనేజ్ మెంట్ అథారిటీ తెలిపింది. వరదల బీభత్సానికి గురైన ప్రాంతాల్లో సహాయ శిబిరాలు ఏర్పాటు చేశారు. ఒక్కో జిల్లాకు సుమారు 11 సహాయక శిబిరాలు చర్యలు చేపట్టాయి. ఈ శిబిరాల్లో 3,168 మంది ఆశ్రయం పొందుతున్నారు. అలాగే ఒక్కో జిల్లాలో మూడు సహాయక పంపిణీ కేంద్రాలను నిర్వహిస్తున్నారు. వరద బాధితులకు ఫుడ్ సరఫరా చేస్తున్నారు. ఈ మేరు గత 24 గంటల్లో ఒక్కో శిబిరానికి 21.5 క్వింటాళ్ల బియ్యం 3.81 క్వింటాళ్ల పప్పు, 1.12 క్వింటాళ్ల ఉప్పు, 114 లీటర్ల నూనెను ప్రభుత్వం పంపిణీ చేసింది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వరద బీభత్సానికి 309 గ్రామాలు నీటము నిగాయి. రాష్ట్ర వ్యాప్తంగా 1,005.7 హెక్టార్లకు పైగా పంటలు దెబ్బతిన్నాయని అస్సాం స్టేట్ డిజాస్టర్ మేనేజ్ మెంట్ అథారిటీ తెలిపింది. ప్రధానంగా బొంగైగావ్, చిరాంగ్, ధేమాజీ, గోల్‌పరా, హొజాయ్,నాగావ్, తముల్ పూర్, దర్రాంగ్, నల్బరి, లఖింపూర్, ఉదల్ గురి ప్రాంతాల్లో రోడ్లు, వంతెనలు, ఇతర కమ్యూనికేషన్స్‌లకు అంతరాయం ఏర్పడిందని అధికారులు తెలిపారు. దీంతో రవాణా సైతం స్థంభించిపోయిందని ప్రభుత్వం తెలిపింది.

ఆంధ్రపత్రిక ఫోటోలు: సిహెచ్.విజయభాస్కర్



# పవన్‌పై రాజధాని రైతుల పూలవర్షం

## దారి పొడవునా పూలు చల్లుతూ తమ అభిమానాన్ని చాటుకున్న అమరావతి రైతులు...

## పవన్‌కు సాదరస్వాగతం పలికిన సీఎం చంద్రబాబు



**విజయవాడ,జూన్ 18 (ఆంధ్రపత్రిక):**జనసేన అధినేత ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ విజయవాడలో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. నేడు డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టనున్న పవన్ కళ్యాణ్ ఈ క్రమంలో తన క్యాంపు కార్యాలయాన్ని పరిశీలించడంతోపాటు, సచివాలయంలోని తన పేషీని పరిశీలించడానికి అమరావతి వచ్చారు. పవన్‌పై రాజధాని రైతుల పూలవర్షం ఈ సందర్భంగా రాజధానిలో అడుగుపెట్టిన పవన్ కళ్యాణ్‌కు రాజధాని రైతులు ఘన స్వాగతం పలికారు. పవన్ కళ్యాణ్‌పై పూల వర్షం కురిపించారు. పెద్ద గజమాలతో జనసేనాని పవన్ కళ్యాణ్‌ను సత్కరించారు. వెంకటపాలెం నుండి మందడం గ్రామం వరకు రోడ్డుపై పూలు చల్లుతూ జనసేనాని పవన్ కళ్యాణ్‌పై తమ అభిమానాన్ని చాటుకున్నారు.







## చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రానికి ఇక అన్నీ

# మంచిరోజులే

- ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజలు స్వేచ్ఛగా మాట్లాడుకుంటున్నారు
- కౌరవ సభ స్థానంలో కొలువుదీరనున్న గౌరవ సభ..
- ప్రజల ఆశలు, ఆకాంక్షలను ప్రభుత్వం నెరవేర్చుతుంది
- సంచలన ట్వీట్ చేసిన నారా భువనేశ్వరి



**అమరావతి, జూన్ 18 (ఆంధ్రప్రతిక):**ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి సోషల్‌లో సంచలన ట్వీట్ చేశారు. అందులో ఆమె పలు కీలక వ్యాఖ్యలు చేశారు. కౌరవ సభ స్థానంలో కొలువుదీరనున్న గౌరవ సభ ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చుతుందని ఆమె స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజలు స్వేచ్ఛగా మాట్లాడుతూ.. తమ అభిప్రాయాలను చెప్పగలుగుతున్నారని భువనేశ్వరి అన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అన్యాయాలను ప్రజలు నిర్భయంగా ప్రస్తావిస్తూ.. తాము పడిన క్షోభపై బయటకు వచ్చి గళం విప్పుతున్నారన్నారు. మహిళలు తమ రక్షణపై, తల్లులు తమ బిడ్డల భవిష్యత్ విషయంలో ధైర్యంగా ఉన్నారన్నారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రానికి ఇక అన్నీ మంచిరోజులే వస్తాయంటూ ఆమె ధీమా వ్యక్తం చేశారు. నిజం గెలవాలి పర్యటనలో తాను ప్రజలను దగ్గర నుంచి చూశానని, ఇప్పుడు కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో ప్రజలు తామే గెలిచామన్న సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ప్రజల ఆశలు మళ్లీ చిగురిస్తుండడం తనకు ఎంతగానో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. చంద్రబాబు పాలనలో అమరావతి రాజధానిగా మళ్లీ గర్వంగా నిలబడుతుందన్నారు. రాజధాని రైతుల పోరాటాలు ఫలించి వారి జీవితాల్లో చీకట్లు తొలగిపోయాయంటూ ఆమె పేర్కొన్నారు. చంద్రబాబు దీక్ష, పట్టుదలతో జీవనాడి పోలవరం సవాళ్లను, విధ్వంసాన్ని అధిగమించి ముందడుగు వేస్తుందని ఆమె చెప్పారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చే బాధ్యత ప్రజాప్రభుత్వం తీసుకుంటుందని భువనేశ్వరి ఆకాంక్షించారు. అదే విధంగా పార్టీ కార్యకర్తల గురించి ఆమె మాట్లాడారు. కూటమి అధికారంలోకి వచ్చేందుకు టీడీపీ కార్యకర్తలు తీవ్రంగా కృషి చేశారన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎన్నో ఇబ్బందులు పడ్డారన్నారు. అయినా కూడా ఏ మాత్రం వెనుకడుగు వేయకుండా ప్రాణాలను సైతం పణంగాపెట్టి పనిచేశారని, వారందరికీ కూడా గౌరవం దక్కుతుందని భువనేశ్వరి హామీ ఇచ్చారు.



# చర్యలు తప్పవు

## రుషికొండ విషయంలో కోర్టులకు తప్పుడు అఫిడవిట్

## అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్

**అమరావతి,జూన్ 18 (ఆంధ్రప్రతిక):**రుషికొండ విషయంలో కోర్టులకు తప్పుడు అఫిడవిట్ ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ డిమాండ్ చేశారు. ఈ అంశాన్ని పార్లమెంటు దృష్టికి తీసుకెళ్తనన్నారు. ముఖ్యమంత్రితో చర్చించి బాధ్యులపై చర్యలు ఖచ్చితంగా ఉంటాయని స్పష్టం చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ..గత ప్రభుత్వంలో ఉత్తరాంధ్రలో జరిగిన భూ దోపిడీకి అధికార్లు సహకరించడం బాధాకరమన్నారు. ఐపీఎస్, ఐఏఎస్ అధికారులపై చర్యలు తప్పవన్నారు. ఇప్పటికే ఒక అధికారిపై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అద్దాల మేడలో ఉండి జగన్ కన్న కలలు చెదిరిపోయాయన్నారు. పేదలకు సెంటు భూమి జగన్‌కు రుషికొండ ప్యాలేసా అని ప్రశ్నించారు.

## రెండ్రోజుల్లో అన్ని స్టాక్ పాయింట్లలో తనిఖీలు

# పూర్తి చేయాలి

## మంత్రి నాదెండ్ల మనోహర్



**అమరావతి, జూన్ 18 (ఆంధ్రప్రతిక):**రెండ్రోజుల్లో అన్ని స్టాక్ పాయింట్లలో తనిఖీలు పూర్తి చేయాలని సివిల్ సప్లయిస్ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశించారు. సివిల్ సప్లయిస్ కార్యాలయంలో తూనికలు కొలతలు విభాగపు అధికారులతో సివిల్ సప్లయిస్ మంత్రి మనోహర్ నాదెండ్ల సమీక్షించారు. తూనికలు కొలతలు విభాగంలోని పెండింగ్స్, పౌరసరఫరాల అంశంలో ఇప్పటికి ఉన్న పరిస్థితిపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. "లీగల్ మెట్రాలజీ విభాగం అధికారులతో సమీక్ష నిర్వహించాను. రెండు రోజుల క్రితం తెనాలిలో మండల స్థాయి స్టాక్ పాయింట్లో తనిఖీ చేశా. కందిపప్పు, పంచదార, పామాయిల్ తూకాల్లో తేడా కనిపించింది. ప్యాకెట్ల తూకంలో 50 నుంచి 80గ్రాములు తక్కువగా కనిపించింది. రాష్ట్రంలో 253 మండల లెవల్ స్టాక్ పాయింట్లలో తనిఖీలు చేసి రిపోర్టు ఇవ్వాలని అప్పుడే ఆదేశించా. ఇప్పటి వరకు 62 ఎంఎల్ఎస్ కేంద్రాల్లో తనిఖీలు పూర్తయ్యాయి. 24 చోట్ల అక్రమాలు తేలాయి. బాధ్యులపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తున్నాం. సరకులు సరఫరా చేసిన వారిపై కేసులు నమోదు చేయాలని ఆదేశించా." అని వ్యాఖ్యానించారు. అక్రమాలు చేసిన వారు, దీని వెనుక ఉన్న వారెవరినీ వదిలిపెట్టమని సివిల్ సప్లయిస్ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. అక్రమార్కులు అందరిపైనా కేసులు పెట్టి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వం ద్వారా అందించే సరుకుల్లో దోపిడీ చేయడాన్ని చాలా సీరియస్‌గా తీసుకుంటామని తెలిపారు. ప్రజలంతా మార్పును కోరారు. ఆ మేరకు మార్పు తప్పక ఉంటుందన్నారు. మేము నిజాయితీగా, చట్ట ప్రకారం వ్యవహరిస్తామని.. ఎవరైనా ప్రజల ఇబ్బంది పెట్టినా.. మోసం చేసినా సహించేదిలేదన్నారు. ధాన్యం అమ్ముకునే రైతులకు అన్యాయం జరగదు పారదర్శకంగా వ్యవహరిస్తామని హామీ ఇచ్చారు.





దేవాదయ శాఖ మంత్రిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆనం రామనారాయణ రెడ్డిని వారి స్వగృహంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి..



నెల్లూరులోని కోటంరెడ్డి కార్యాలయంలో నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డి సోదరుడు కోటం రెడ్డి గిరిధర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఈ సందర్భంగా ఒంగోలు పార్లమెంటు సభ్యులుగా 5వ సారి గెలుపొందిన సందర్భంగా మాగుంట శ్రీనివాసులు రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసారు.















Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh,
and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com